RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

తెలుగు దినపత్రిక...

VASTHAVA TELANGANA NEWS PAPER




ఆంధ్రప్రదేశ్ - తెలంగాణ సంపుటి : 11 సంచిక : 257 పేజీలు : 6 వెల: రూ : 2 శుక్రవారం ,2 - ఫిబ్రవరి 2024

# మరో రెండు

# గ్యారంటీల అమలుకు రంగం సిద్ధం



వాస్తవ తెలంగాణ న్యూస్ : ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారంటీల్లో మరో రెండు గ్యారంటీలను అమలు చేద్దామని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి అన్నారు. ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న అర్హులందరికీ లబ్ధి జరిగేలా గ్యారంటీలను అమలు చేస్తామన్నారు. మరో రెండు గ్యారంటీల అమలుకు సన్నాహాలు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజాపాలన దరఖాస్తులపై గురువారం సచివాలయంలో కేబినేట్ సబ్ కమిటీ మంత్రులు, ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. సీఎం వెంట ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఈ సమావేశంలో ఉన్నారు.రూ.500కు గ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ ఇండ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు పథకాలపై సంబంధిత విభాగాల అధికారులతో చర్చించారు. ఈ మూడు గ్యారంటీల అమలుకు అవసరమైన కార్యాచరణ ప్రణాళికతో సిద్ధంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. వీటిలో రెండింటిని తక్షణమే అమలు చేసేందుకు ఏర్పాట్లు చేయాలని సీఎం చెప్పారు. ఒక్కో గ్యారంటీ అమలుకు ఎంత ఖర్చవుతుంది.. ఎంత మందికి లబ్ధి కలుగుతుందనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ బడ్జెట్ లోనే వాటికి అవసరమైన నిధులు కేటాయించాలని సీఎం ఆర్థిక శాఖకు సూచించారు. అసెంబ్లీ సమావేశాల్లోపు మరోసారి కేబినేట్ సబ్ కమిటీతో సమావేశమై తుది నిర్ణయం తీసుకుంటామని అన్నారు.రాష్ట్రవ్యాప్తంగా గత ఏడాది డిసెంబర్ 28 నుంచి జనవరి 6వ తేదీ వరకు ప్రజాపాలన కార్యక్రమం చేపట్టారు. ఇందులో ప్రభుత్వం ప్రకటించిన అయిదు గ్యారంటీలకు అర్హులైన వారందరి నుంచి గ్రామసభలు, వార్డు సభల ద్వారా దరఖాస్తులను స్వీకరించారు. అయిదు గ్యారంటీలకు మొత్తం 1,09,01,255 దరఖాస్తులు నమోదయ్యాయి. జనవరి 12వ తేదీ నాటికే వీటికి సంబంధించిన డేటా ఎంట్రీ రికార్డు సమయంలో పూర్తి చేసినట్లు అధికారులు సీఎంకు నివేదించారు. వచ్చిన దరఖాస్తుల్లో కొందరు ఒకే పేరుతో రెండు మూడు దరఖాస్తులు ఇచ్చారని, కొన్నింటికి ఆధార్, రేషన్ కార్డు నెంబర్లు లేవని అధికారులు వివరించారు. అలాంటి దరఖాస్తులను మరోసారి పరిశీలించాలని, అవసరమైతే క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలన జరపాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు.అర్హులైన వారెవరూ నష్టపోకుండా ఒకటికి రెండు సార్లు సరి చూడాలని కోరారు. దరఖాస్తుల్లో తప్పులుంటే వాటిని సరిదిద్దుకునేందుకు ఎంపీడీవో ఆఫీసుల్లో లేదా తదుపరి నిర్వహించే ప్రజా పాలన కార్యక్రమంలో మరోసారి అవకాశమిచ్చే ఏర్పాట్లు చేయాలని సీఎం సూచించారు. గ్యారంటీల అమలుకు లేని పోని నిబంధనలు పెట్టి ఎవరినీ ఇబ్బంది పెట్టవద్దని చెప్పారు. దరఖాస్తు చేసిన వారిలో అర్హులైన వారందరూ లబ్ధి పొందేలా చూడాలని అన్నారు. దరఖాస్తు చేయని వారుంటే.. నిరంతర ప్రక్రియగా మళ్లీ దరఖాస్తు చేసే అవకాశం కల్పించాలని సీఎం ఆదేశించారు.

## శ్రీశైలం, నాగార్జున సాగర్ ప్రాజెక్టుల నిర్వహణపై కీలక నిర్ణయం



శ్రీశైలం, నాగార్జున సాగర్ ప్రాజెక్టుల నిర్వహణపై గురువారం జలసౌధాలో కృష్ణా బోర్డ్ మీటింగ్ జరిగింది. కృష్ణా నదిపై ఉన్న ఉమ్మడి ప్రాజెక్టులు శ్రీశైలం నాగార్జునసాగర్ లను బోర్డుకు అప్పగింతపై ప్రధాన ఎజెండాగా ఈ సమావేశం జరిగింది. బోర్డు నిర్వహణకు రెండు రాష్ట్రాల నుంచి కార్పస్ ఫండ్ నిధుల విడుదలపై సమావేశంలో చర్చ జరిగింది. ఇందులో భాగంగా.. కృష్ణా బోర్డు పరిధిలోకి ప్రాజెక్టుల నిర్వహణకు ఏపీ, తెలంగాణ అంగీకారం తెలిపాయి.బోర్డ్ సమావేశం అనంతరం ఏపీఈఎన్‌సీ నారాయణరెడ్డి మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బోర్డు పరిధిలో మొత్తం 15 కాంపోనెంట్స్‌లో 9 తెలంగాణ, 6 ఆంధ్రప్రదేశ్‌వి ఉన్నాయని, కృష్ణా బోర్డుకు ప్రాజెక్టుల అప్పగింత పై తమకు ఎలాంటి అభ్యంతరం లేదని తేల్చి చెప్పారు. ఇందుకోసం ఇరు రాష్ట్రాల నుంచి ఉద్యోగుల కేటాయింపు ఉంటుందన్నారు. నీటి కేటాయింపులపై త్రిసభ్య కమిటీ దే తుది నిర్ణయం ఉంటుందని చెప్పుకొచ్చారు. లెఫ్ట్ మెన్ కెనాల్ నుంచి రెండు టీఎంసీ, మార్చిలో రైట్ మెన్ కెనాల్ నుంచి మూడు టీఎంసీలు ఏపీకి విడుదలకు ఒప్పుకున్నారని తెలిపారు. ప్రాజెక్టుల ఆపరేషన్ కోసం తెలంగాణ ఒప్పుకుందని నారాయణరెడ్డి తెలిపారు.ఇక తెలంగాణ ఈఎన్‌సీ మురళీధర్ మాట్లాడుతూ.. ప్రాజెక్టుల ఆపరేటింగ్ అంతా కృష్ణ రివర్ మేనేజ్‌మెంట్ బోర్డ్ ఇచ్చామని, పవర్ స్టేషన్స్‌పై ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదన్నారు. నాగార్జున సాగర్ తెలంగాణ, శ్రీశైలం ఏపీ చూసుకుంటుంది. ఇకపై ప్రాజెక్టులన్నీ బోర్డు పరిధిలో నడుస్తాయన్నారు. తమ డిమాండ్స్ అన్ని కేంద్రానికి లేఖలు రాశామని, కేంద్రం నుంచి ఎలాంటి నిర్ణయం రాలేదని చెప్పుకొచ్చారు. నీటి వాటాల పంపకంపై త్రిసభ్య కమిటీనే నిర్ణయం తీసుకుంటుందని, ప్రాజెక్టుల వద్ద భద్రత పరిస్థితిని బట్టి బోర్డు కనుసన్నల్లో జరుగుతుందని మురళీధర్ చెప్పుకొచ్చారు.

## రూ.47.66లక్షల కోట్లతో బడ్జెట్

### శాఖలు, పథకాల వారీగా కేటాయింపు ఇవే..!




కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ గురువారం పార్లమెంట్‌లో మధ్యంతర బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వానికి ఇదే చివరి బడ్జెట్. కేంద్ర బడ్జెట్‌లో వివిధ శాఖలు, పథకాలకు కేటాయింపులు చేశారు. బడ్జెట్ పరిమాణం మొత్తం రూ.47.66లక్షల కోట్లు కాగా.. వివిధ మార్గాల ద్వారా ఆదాయం రూ.30.80లక్షలకోట్లుగా అంచనా వేశారు. బడ్జెట్ ప్రసంగం సందర్భంగా ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ గత 10 ఏళ్లలో ఆర్థిక వ్యవస్థలో ఎంతో అభివృద్ధి జరిగిందన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోనే ఇది సాధ్యమైందన్నారు. ఆయన ప్రధాని అయ్యాక ఎన్నో సవాళ్లు ఎదుర్కొన్నాయని.. సబ్‌కా సాథ్, సబ్‌కా వికాస్ మంత్రంతో ప్రభుత్వం సవాళ్లను ఎదుర్కొన్నట్లు వివరించారు.

**బడ్జెట్‌లో వివిద శాఖలు.. పథకాలకు కేటాయింపుల ఇలా..**

**మౌలిక వసతుల రంగానికి రూ.11.11లక్షల కోట్లు**

**రక్షణశాఖకు రూ.6.2లక్షల కోట్లు**

**రైల్వేశాఖకు రూ.2.55లక్షల కోట్లు**

**హెూంశాఖకు రూ.2.03లక్షల కోట్లు**

**వ్యవసాయం, రైతుల సంక్షేమానికి రూ.1.27లక్షల కోట్లు**

**గ్రామీణాభివృద్ధి శాఖకు రూ.1.77లక్షల కోట్లు**

**ఉపరితల రవాణా, జాతీయ రహదారుల నిర్మాణానికి రూ.2.78లక్షలకోట్లు**

**ఆహారం, ప్రజాపంపిణీ వ్యవస్థకు రూ.2.13లక్షల కోట్లు**

**రసాయనాలు, ఎరువుల కోసం రూ.1.68లక్షలకోట్లు**

**కమ్యూనికేషన్ రంగానికి రూ.1.37లక్షలకోట్లు**

**గ్రామీణ ఉపాధిహామీ పథకానికి రూ.86వేలకోట్లు**

**ఆయుష్మాన్ భారత్ పథకానికి రూ.7500కోట్లు**

**పారిశ్రామిక ప్రోత్సాహకాలకు రూ.6,200కోట్లు**

**సెమీ కండక్టర్లు, డిస్‌ప్లే ఎకో వ్యవస్థల తయారీకి రూ.6,903కోట్లు**

**సోలార్ విద్యుత్ గ్రిడ్‌కు రూ.8500కోట్లు**

**గ్రీన్ హైడ్రోజన్‌కు రూ.600కోట్లు**

# సంగారెడ్డి జిల్లా కంది మండలం సర్పంచులను సన్మానించిన ఎంపీపీ



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం :ఐదు సంవత్సరాలు పదవి కాలం పూర్తి చేసుకున్న కంది మండలం ఎద్దుమయలారం పంచాయతీ పాలకవర్గాన్ని ఎంపీపీ అధ్యక్షురాలు. సరళ పుల్లారెడ్డి గురువారం పంచాయతీ కార్యాలయంలో సన్మానించారు. ఆమె మాట్లాడుతూ సర్పంచ్ మల్లారెడ్డి ఆధ్వర్యంలో గ్రామాన్ని అభివృద్ధి చేసే దిశలో తీరు తీసుకువచ్చారని చెప్పారు ప్రతి గ్రామంలో సర్పంచ్లు చేసినటువంటి మంచి పనులను అభిలాషిస్తూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన పనుల్లో పనులతో పాటు ప్రత్యేకమైన దృష్టి పెట్టి తమ తమ గ్రామాలకు అభివృద్ధి చేయడం అనేది సర్పంచ్ల హక్కు అని ఆమె కొనియాడారు. గ్రామాలకు సర్పంచ్లు ఉంటేనే మె-రుగైన సేవలు అందిస్తారని సన్మాన సభలో వివరించారు.

# కుష్టు వ్యాధి పట్ల ప్రజలందరూ అవగాహన కలిగిఉండాలి: చైర్మన్ చంద్ర రెడ్డి



మేడ్చల్ జిల్లా నాగారం పురపాలక సంఘం కార్యాలయంలో కుష్టు వ్యాధి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాగారం మున్సిపాలిటీ చైర్మన్ మాట్లాడుతూ కుష్టు వ్యాధి పట్ల ప్రజలు అందరూ కూడా అవగాహన కలిగి ఉండాలని వ్యాధి వచ్చిన వారిపట్ల వివక్షత చూపరాదని వ్యాధి సోకిన వారు నిర్లక్ష్యంగా ఉండకుండా దగ్గర్లోని పబ్లిక్ హెల్త్ సెంటర్ల లో చూపించుకోవాలని కోరారు,ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకొని తమ చుట్టుపక్క ఉన్న వారికి వ్యాధి పట్ల అవగాహన చేయగలరని కోరారు . ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బండారి మల్లేష్ యాదవ్, మున్సిపల్ కమిషనర్ జి.రాజేందర్ కుమార్ ,,కౌన్సిలర్లు , డాక్టర్ కే .కుమార్ ,డాక్టర్ఎం.సింధుజ ,మున్సిపల్ మేనేజర్ కె .చంద్రశేఖర్ , సూపర్వైజర్ ఎన్ .చండి దేవి , ఏఎన్ఎం లు రంగనాయకమ్మ, మాధవి ,రేణుక, సానిటరీ ఇన్స్పెక్టర్ రామ్ రెడ్డి మరియు ,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# గడపగడపకు నరేంద్ర మోడీ క్యాలెండర్ లో పంపిణీ



వాస్తవ తెలంగాణ రామగుండం న్యూస్:భారత ప్రధాని నరేంద్రమోదీ చేపట్టిన వికసిత భారత్ కార్యక్రమంలో భాగంగా ఈరోజు గోదావరిఖని లోని బీజేపీ అడ్డగుంటపల్లి మండలం లోని 46వ డివిజన్ కాకతీయనగర్ లో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పతకాల తో ముద్రించిన క్యాలండర్స్ ను ఇంటింటికి వెళ్లి పంపిణీ చేయడం జరిగింది నరేంద్రమోడీ చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపల్లి పార్లమెంట్ బీజేపీ అభ్యర్థిని అత్యధిక మెజారితో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేయడం జరిగింది అడ్డగుంటపల్లి మండల అధ్యక్షులు అరిగెల శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బీజేపీ పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి మామిడి రాజేష్,జిల్లా ఉపాధ్యక్షులు మాతంగి రేణుక,నాయకులు కొమ్మ శ్రీనివాస్,బీజేపీ జనగామ మండల అధ్యక్షులు మామిడి సంపత్,విట్ఠల్ నగర్ మండల అధ్యక్షులు అడ్డూరి రాజేష్,బీజేపీ జిల్లా కార్యవర్గసభ్యులు కొమిరే లక్ష్మన్ నాయకులు పంగ రవి,కుమ్మరి మల్లేష్,వడ్డేపల్లి సదానందం విజయ లక్ష్మి,ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# తబితా అనాధ పిల్లల ఆశ్రమంలో పుట్టినరోజు వేడుకలు నిర్వహించిన సింగరేణి జిఎం






వాస్తవ తెలంగాణ రామగుండం న్యూస్: తబితా అనాధ పిల్లలహాఆశ్రమంలో అనాద పిల్లల పుట్టిన రోజు వేడుకలు నిర్వహించటం జరిగింది. ఇట్టి వేడుకలకు హుముఖ్య అతిథిగా హుఆర్.జి.1 ఏరియా జీఎం శ్రీ చింతల శ్రీనివాస్ హాజరు అయి కేకు కట్ చేసి అనాధ పిల్లలకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. కల్మషం లేని పిల్లలతో గడపటం మరియుహూ వారి యొక్క పుట్టిన రోజు వేడుకలు నిర్వహించటం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని తెలిపారు. ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 1 వ తేదిన తబితా ఆశ్రమంలోనిహూఅనాద పిల్లలకుహూ పుట్టిన రోజు వేడుకలుహూ నిర్వహించటం ఎంతో సంతోషకరమని తెలిపారు. ఇంతటి చక్కటి ఆశ్రమం నిర్వహిస్తున్న భుక్య వేరెంధ్ర నాయక మిల దంపతులను జిఎం ప్రత్యేకంగా అభినందించారు. జిఎంతో పాటు మద్దెల దినేష్, ఎన్విరాన్ మెంట్ అధికారి ఆంజనేయ ప్రసాద్, సీనియర్ సెక్యూరిటి అధికారి వీరా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పి.ఓ.ఎస్.హెచ్. యాక్ట్ పట్ల మహిళలు అవగాహన కల్గి ఉండాలి.లిపి.ఓ.ఎస్.హెచ్. యాక్ట్ పట్ల మహిళా ఉద్యోగులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న అదనపు కలెక్టర్

రామగుండం,వాస్తవ తెలంగాణ న్యూస్,పెద్దపల్లి జిల్లా,పి.ఓ.ఎస్.హెచ్. యాక్ట్ పట్ల మహిళలు అవగాహన కల్గి ఉండాలని, పనిచేసే ప్రదేశాలలో వేధింపులకు గురైతే వెంటనే మహిళా వేధింపుల నిరోధక కమిటీకు ఫిర్యాదు చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ అన్నారు గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో పి.ఓ.ఎస్.హెచ్. యాక్ట్ పట్ల మహిళా ఉద్యోగులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణ శ్రీ మాట్లాడుతూ,మహిళా సంరక్షణకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత కల్పిస్తుందని, మహిళలకు పనిచేసే ప్రదేశాలలో లైంగిక వేధింపులు ఉంటే వాటిని పరిష్కరించేందుకు కమిటీలు ఉన్నాయని, మహిళలు ధైర్యంగా ఫిర్యాదు చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు. పనిచేసే చోట మహిళలపై లైంగిక వేధింపుల నివారణ కోసం పది మంది కంటే అధికంగా మహిళలు పని చేసే చోట ఇంటర్నల్ కమిటీ లను ఏర్పాటు చేయాలని పి.ఓ.ఎస్.హెచ్. 2013 చట్టం నిర్దేశించిందని, ఆ చట్టం ప్రకారం పది మంది కంటే తక్కువ మహిళా ఉద్యోగులు ఉన్న వారి కోసం లోకల్ ఫిర్యాదు కమిటీ ఉంటుందని అన్నారు. మహిళల సంరక్షణ కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన షీ టీం బృందాలు సమర్ధవంతంగా పనిచేస్తున్నాయని, ఫిర్యాదు చేసే మహిళల వివరాలు గోప్యంగా ఉంచుతూ వారి సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటున్నారని, మహిళలపై వేధింపుల నివారణ కోసం సఖి కేంద్రాల ద్వారా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ శాఖ సి.ఐ. క్రిష్ణ మాట్లాడుతూ,షీ టీం ద్వారా మహిళలు చేసే ఫిర్యాదుల వివరాలు బయటకి చెప్పమని, మహిళలు పోలీస్ స్టేషన్ కు రావాల్సిన అవసరం




కూడా ఉండదని , తమ ఫిర్యాదును సెల్ నంబర్ 6303923700 కు పంపాలని ఆయన తెలిపారు. ప్రస్తుతం అధికంగా యువతులు ప్రేమ వలలో చిక్కుకుని ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, సామాజిక మాధ్యమాల్లో తమ వివరాలను ప్రైవసీ లో పెట్టుకోవాలని సూచించారు. సైబర్ నేరాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని, ఆన్ లైన్ లో అపరిచితులతో పరిచయాలు పెంచు కోవద్దని, అనవసరపు లింకులు ఓపెన్ చేయవద్దని, ఆన్ లైన్ లో డబ్బు నష్టపోతే వెంటనే 1930 ఫోన్ నెంబర్ కు ఫిర్యాదు చేయాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో బేటి పడావో బేటి బచావో, బాల్య వివాహాల నివారణ, మహిళా సాధికారత వంటి పలు అంశాలపై నిర్వహించిన ప్రదర్శనలు అందరినీ ఆలోచింపజేసాయి. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, ఎస్ఐ లు రాజేంద్ర ప్రసాద్, శివాని, జిల్లా కోఆర్డినేటర్ దయ అరుణ, జెండర్ స్పెషలిస్టులు సుచరిత, స్వప్న, ఫైనాన్షియల్ లిటరసీ స్పెషలిస్ట్ సంధ్య, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి ఆర్జీవన్ లో పెరిగిన బొగ్గు ఉత్పత్తి

## సమ్మక్క జాతరకు తగిన ఏర్పాట్లు




వాస్తవ తెలంగాణ రామగుండం న్యూస్:గత నెల తో పోల్చితే ఈనెల లో బొగ్గు ఉత్పత్తి పెరిగిందని సింగరేణి ఆర్జీవన్ జిఎం చింతల శ్రీనివాస్ తెలిపారు. గురువారం స్థానిక జీఎం కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 3,97,400 టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యానికి గాను 4,22,636 టన్నులతో 106 % సాధించిందని, గత ఏడాది ఏప్రిల్ నుంచి ఈ ఏడాది జనవరి వరకు 36,42,309 లక్ష్యానికి గాను 34,60,952 టన్నులతో 95% సాధించిందన్నారు. ఆర్థిక సంవత్సరం రెండు నెలలు మాత్రమే ఉందని, ఇదే స్ఫూర్తితో ముందుకు వెళుతూ నిర్దేశిత లక్ష్యాలను సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. 122 % బొగ్గు ఉత్పత్తిని సాధించిన ఓసిపి5 అధికారులు ,ఉద్యోగులను ఆయన అభినందించారు. ఈ నెల చివరి వారంలో ఎస్ టి పి ఏర్పాటు కోసం చేస్తామని భూమి పూజ చేస్తామని, నీటి శుద్ధి కేంద్రం మార్చి లో పూర్తి చేస్తామని జిఎం వెల్లడించారు. వచ్చే సంవత్సరం వరకు రెండు పూర్తి చేసి సింగరేణి కుటుంబాలకు శుద్ధ నీటిని అందజేస్తామని చెప్పారు. గోదావరి నది సమీపంలోని సమ్మక్క సారలమ్మ జాతర కోసం సింగరేణి సంబంధించి తగిన ఏర్పాట్లు చేస్తున్నామని, జాతరకు రెండు రోజుల ముందే గద్దెల వద్ద లైటింగ్, జనరల్ పారిశుధ్యం, తాత్కాలిక స్నానాల గదులతో పాటు ఇతర ఏర్పాట్లను పూర్తి చేస్తామని జీఎం తెలిపారు. సింగరేణి ఉద్యోగులు సమ్మక్క సారలమ్మ దర్శించుకుని బొగ్గు ఉత్పత్తిలో భాగస్వాములై సంస్థ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని విజ్ఞప్తి చేశారు. విలేకరుల ఈ సమావేశంలో పర్సనల్ మేనేజర్ కిరణ్ బాబు, ఏజీఎం ఐ.ఈ.డి ఆంజనేయులు, డీజీఎం ఫైనాన్స్ ధన లక్ష్మి బాయి, డీజీఎం సివిల్ నాగేశ్వర్ రావు , ఎన్విరాన్ మెంట్ అధికారి ఆంజనేయ ప్రసాద్, డివైసిఎంఓ కిరణ్ రాజ్ కుమార్, సీనియర్ సెక్యూరిటీ అధికారి వీరా రెడ్డి ,సీనియర్ పిఓ బంగారు సారంగపాణి పాల్గొన్నారు.

# ఇంద్రవెల్లిలో తెలంగాణ పునర్నిర్మాణ సభకు తెలంగాణ ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి



రామగుండం,వాస్తవ తెలంగాణ న్యూస్,పెద్దపల్లి జిల్లా,రేపు ఇంద్రవెల్లిలో జరగబోయే " తెలంగాణ పునర్నిర్మాణ సభకు తెలంగాణ ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి విచేస్తున్న సందర్భంగా ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్, మంత్రి దానసారి సీతక్క తో కలిసి సభ స్థలాన్ని మరియు ఏర్పాట్లను పర్శిలించిన ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్,టీపీసీసీ ఉపాధ్యక్షులు,పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు మరియు ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ భోజ్జు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు..

# ఆర్ష ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ విన్నర్ కు 50 వేల బహుమతిని బిగ్ బాస్ పల్లవి ప్రశాంత్ చేతుల మీదుగా అందజేశారు




వాస్తవ తెలంగాణ రామగుండం న్యూస్:ఆర్ష ఫౌండేషన్ ఆధ్వర్యంలో రామగుండం జెన్కో గ్రౌండ్లో మెగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహణ ఈ కార్యక్రమం కి సహకరించిన అంజనీపుత్ర ఎస్టేట్స్ క్రీడాకారులను అభినందించిన రామగుండం ఎమ్మెల్యే సతీమణి మనాలి ఠాగూర్ రామగుండం జెన్కో గ్రౌండ్లో జరుగుతున్నటువంటి మెగా క్రికెట్ టోర్నమెంట్ను పోటీలో 35జట్లు పాల్గొన్నాయి. వీటిలో చివరిగా రామగుండం దయాకర్ టీమ్,పెద్దపల్లి రఘు టీమ్ కు పోటీపడగా రామగుండం టీమ్ పైన పెద్దపల్లి రఘు టీమ్78పరుగులతో విజయం సాధించింది. విజయం సాధించిన పెద్దపల్లి రఘు టీంకు 50వేల రూపాయలు అలాగే సెకండ్ వచ్చిన రామగుండం దయాకర్ టీం 25 వేల రూపాయల బహుమతులు అందజేయడానికి వచ్చిన రామగుండం ఎమ్మెల్యే సతీమణి మనాలి ఠాకూర్ ,పల్లె రవి మరియు అంజనీపుత్ర రియల్ ఎస్టేట్ పిల్లి రవి గుర్రాల శ్రీధర్, సదానందం,కుంట కుమార్, నవీన్, మరియు బహుమతులు ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు శారీరక, మానసిక ఉల్లాసానికి తోడ్పడతాయని రామగుండం లో ఎంతో ప్రతిభ ఉన్న ఈ ప్రాంత క్రీడాకారులు క్రీడా స్పూర్తితో రాష్ట్రవ్యాప్తంగా రాణించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న ఆర్ష ఫౌండేషన్ వ్యవస్థాపకులు బూడిద హర్షను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రజలు,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# పెద్దపల్లి మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫోటో టెక్ వర్క్ షాప్




రామగుండం,వాస్తవ తెలంగాణ న్యూస్,పెద్దపల్లి జిల్లా,పెద్దపల్లి మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నాలుగ వ తారీఖు నాడు నందన గార్డెన్ నందు గార్డెన్ నందుజరగబోయే ఫోటో టెక్ వర్క్ షాప్ మరియు పరివార్ కార్డు పోస్టర్ను ఘనంగా ఆవిష్కరించబడి నది. దీనిలో పాల్గొన్నవారు అధ్యక్షులు వనపర్తి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి తూర్పాటి శ్రీనివాస్ ,కోశాధికారి పుట్ట సతీష్ ,మరియు గౌరవ సలహాదారులు మైదంకొమరయ్య ,సత్యనారాయణ పటేల్ ,అభిషేక్ ,గంధం శ్రీనివాస్ ,పెద్దపల్లి లక్ష్మణ్ తూర్పాటి అరుణ్ ,ఆనంద్ సుద్దాల సురేష్ భరత్ హరీష్ మహేందర్ మునిమందులశ్యామ్,ఆరిణి సదయ్య మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

# బేటి బచావో బేటి పడావో" పై విద్యార్థులకు అవగాహన సదస్సు

కొల్చారం వాస్తవ తెలంగాణ న్యూస్:మెదక్ జిల్లా మండల కేంద్రమైన కొల్చారం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు భేటీ బచావో బేటి పడావో కార్యక్రమం పై అవగాహన సదస్సు నిర్వహించారు. మెదక్ మిషన్ శక్తి మహిళా సాధికారత కేంద్రం




సంస్థ నుండి మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఫైనాన్షియల్ లిటిల్ రమేష్, జెండర్ స్పెషలిస్ట్ నాగమణి, కవితలు మండల కేంద్రమైన కుల్చారంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు వచ్చారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులకు మహిళలపై, బాలికలపై జరిగే అత్యాచారాలు, గృహహింస, వరకట్న వేధింపులు, బాలికల అక్రమ రవాణ వంటి దురాగతాలపై అవగాహన కల్పించారు. ఆడపిల్లలను చదివిద్దాం ఆడపిల్లలను రక్షిద్దాం అంటూ పిలుపునిచ్చారు.




బాలికలకు, మహిళలకు అత్యవసర సమయంలో ఉపయోగపడే 181, 1098, 100 వంటి టోల్ ఫ్రీ నెంబర్లను తెలియజేశారు. విద్యార్థులకు ప్రొజెక్టర్ తో ఫోక్సో యాక్ట్ 2012 చట్టం,చైల్డ్ మ్యారేజేస్ పై వీడియోల ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఐదు సంవత్సరాల లో తాడ్ దాన్ పల్లి అభివృద్ధి పదంలో తీర్చిదిద్ధం






సర్పంచ్, కాగితల మానెమ్మ, ఉప సర్పంచ్ చంద్రకళ, చంద్రయ్య, చోట కుర్//వాస్తవ తెలంగాణ న్యూస్ కృష్ణ కాంత్ ప్రతినిధి :అభివృద్ధికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు సర్పంచ్ మానెమ్మ సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డ్ సభ్యులు ను వీడుకోలు పలుకుతూ సత్కరించిన పంచాయతీ కార్యదర్శి డా. సిద్ధమ్మ.గురువారం రోజున గ్రామపంచాయతీ కార్యాలయం లో సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డ్ మెంబర్స్ ల పాలన పదవీకాలం ముగిసినందున పంచాయితీ సెక్రటరీ సిద్ధమ్మ పాలకవర్గాన్ని ఘనంగా శాలువా తో సత్కరించి సన్మానించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్, కాగితాల మానెమ్మ ఉప సర్పంచ్ చంద్రకళ చంద్రయ్య, వార్డ్ మెంబర్స్, సాబీర్ వెంకట్ గౌడ్,అంజమ్మ కాగితాల లక్ష్మి, అంజలి, కవిత, పెంటయ్య చంద్రయ్య శశిధర్ తదితరులు పాల్గొన్నారు.ద్రులు 01/ 11/2020 నాటికి డిగ్రీ ఉత్తీర్ణులు అయినవారు, అడ్డగూడూరు తాహశీల్దార్ కార్యాలయంలో ఫిబ్రవరి. 06. 2024 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు, ఇట్టి దరఖాస్తు కావాల్సిన పత్రాలు డిగ్రీ మెమో, ఓటర్ ఐడి కార్డు, ఆధార్ కార్డు, పాస్ ఫోటో, లతో గెజిటెడ్ ఆఫీసర్ తో సంతకం చేయించుకుని తాహశీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాల్సిందిగా కోరారు

# సంగారెడ్డి మున్సిపాలిటీలో విద్యార్థులకు ఇబ్బందులు.

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి మాణిక్యం :సంగారెడ్డి పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ముందు ఉన్న డ్రై-నేజీలో మురుగునీరు నిలిచిపోవడంతో దుర్వాసన వస్తుందని విద్యార్థులు, స్థానికులు గురువారం తెలిపారు ములుగునూరు నిల్వ ఉండకుండా చూడవలసిన మున్సిపల్ అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదు. సంగారెడ్డి మున్సిపల్ ఏరియాలో ఇదొక్కటే కాకుండా శాంతినగర్ సాయి నగర్ వీరభద్ర నగర్ మెయిన్ రోడ్డు ఏరియాలలో కూడా మురుగునూరు దుర్వాసనకు అందరూ భయపడుతున్నారు. అలాంటప్పుడు మున్సిపల్ అధికారులు ఏం చేస్తున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మురుగునీరు నిల్వ లేకుండా చూడాలని సంగారెడ్డి గ్రామ ప్రజలు కోరుచున్నారు.



# సంగారెడ్డి జిల్లాలో మున్సిపల్ కార్మికుల బిక్షాటనతో నిరసన



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం :సంగారెడ్డి జిల్లా పట్టణంలోని మున్సిపల్ పారిశుద్ధ కార్మికులు పెండింగ్ వేతనాలు చెల్లించాలని కోరుతూ గురువారం పాత బస్టాండ్ సమీపంలో బిక్షటన నిర్వహించి కార్యక్రమాన్ని తెలిపారు. కార్మికులకు పెండింగ్ వేతనాలు చెల్లించాలని కోరుతూ పారిశుద్ధ కార్మికులు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా ఇంతవరకు పెండింగ్ వేతనాలు చెల్లించనందున వారు బిక్షటన్న చేస్తూ నిరసన తెలిపారు. ఈ కార్యక్రమాన్ని సిఐటియు జిల్లా కార్యదర్శి. యాదగిరి మాట్లాడుతూ. కార్మికులకు రెండు నెలల నుంచి వేతనాలు చెల్లించడం లేదన్నారు వేతనాలు చెల్లించుకుంటే వివిధ రూపాల్లో నిరసన కార్యక్రమాలు చేస్తామని చెప్పారు త్వరలో మున్సిపల్ అధికారులు స్పందించి పెండింగ్ వేతనాలను చెల్లించాలని కోరారు.

# సర్పంచులకు ఘనంగా వీడ్కోలు పలికిన ఎంపీపీ మంజుల కాశీనాథ్





కొల్చారం వాస్తవ తెలంగాణ న్యూస్: మెదక్ జిల్లా మండల కేంద్రమైన కొల్చారం లోని రైతు వేదిక ప్రాంగణంలో ఎంపీపీ మంజులాకాశనాథ్ సర్పంచులకు వీడుకోలు సమావేశ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జెడ్పిటిసి మేఘమాల సంతోష్ కుమార్, తహసిల్దార్ గఫర్ మియా, ఎంపీడీవో గణేష్ రెడ్డి, ఎస్సై మహమ్మద్ గౌస్ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. మండలంలోని అన్ని గ్రామాల సర్పంచ్లను ఆహ్వానించి, కార్యక్రమానికి వచ్చిన అతిథులతో కలిసి వారిని శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గడిచిన ఐదు సంవత్సరాల పాలనా కాలంలో సర్పంచులు ఎన్నో సమస్యలకు ఎదురొడ్డి సమర్థవంతమైన పాలన సాగించారన్నారు. పల్లె ప్రకృతి వనాలు, క్రీడా ప్రాంగణాలు, నూతన పంచాయతీ భవనాల నిర్మాణం వంటి కొత్త అభివృద్ధి పనులు జరిపించిన ఘనత ఇప్పటి సర్పంచులకే దక్కిందన్నారు. రాజకీయంగా జెడ్పిటిసి, ఎంపీటీసీలు, సర్పంచులు అంతా కలిసి ఒక రాజకీయ కుటుంబం గా కొల్చారం మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించామన్నారు. ఈ వీడ్కోలు అనంతరం ఎవరి రాజకీయ ప్రయాణాలు ఎటువైపు ఉంటాయోనని, తిరిగి ఇటువంటి వేదికలపై కలుసుకుంటామో లేదో తెలియదని, ఇప్పుడు అందరం ఒకే వేదికపై కలుసుకున్నందుకు సంతోషంగా ఉందని చెప్పుకొచ్చారు. అనంతరం జడ్పిటిసి ముత్యం గారు మేఘమాల సంతోష్ కుమార్, తహసిల్దార్ గఫర్ మియా, ఎస్సై మహమ్మద్ గౌస్ లు మాట్లాడుతూ సర్పంచులకు అభినందనలు తెలియజేశారు. సర్పంచులు అంతా కలిసి ఎంపీపీ మంజుల కాశీనాథ్ లతోపాటు, జడ్పిటిసి, తహసిల్దార్, ఎస్సై, ఎంపీడీవో లను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మంజుల కాశీనాథ్, జెడ్పిటిసి ముత్యం గారు మేఘమాల సంతోష్ కుమార్, తహసీల్దార్ మహమ్మద్ గఫర్ మియా, ఎంపీడీవో గణేష్ రెడ్డి, ఎస్సై మహమ్మద్ గౌస్, అన్ని గ్రామాల సర్పంచులు, పంచాయతీ సెక్రటరీలు ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి పట్టణంలో కరెంటు ట్రాన్స్ఫార్మర్లకు ఫినిషింగ్ ఏర్పాటు చేయాలి.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం :సంగారెడ్డి పట్టణంలోని కర్ణ స్కూల్ పక్కన ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయకపోవడంతో అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని గురువారం స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. అలాగని సంగారెడ్డి పట్టణంలోని సాయి నగర్ శాంతినగర్ వాసవి నగర్ తదితర కాలనీలలో ఫెన్సింగ్ ఏర్పాటు చేయని ట్రాన్స్ఫర్లు ఉన్నాయి. కావున విద్యుత్ శాఖ అధికారులు స్పందించి ట్రాన్స్ఫార్మర్ చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసి ప్రమాదాలు జరగకుండా చూడవలసిన బాధ్యత అధికారులపై ఉందని స్థానికులు తెలిపారు.

# ఘనంగా అర్ టి ఐ కార్యకర్త, సీనియర్ జర్నలిస్ట్ రాపోలు లింగస్వామి జన్మదిన వేడుకలు

ఎల్బీ నగర్ ఫిబ్రవరి: 01వాస్తవ తెలంగాణ:న్యూస్ ప్రతినిధి :అర్ టి ఐ రక్షక్ తెలంగాణ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ, మెట్రో ఉదయం సీనియర్ జర్నలిస్ట్ రాపోలు లింగస్వామి జన్మదిన వేడుకలను పుర-స్కరించుకుని సింగరేణి కాలనీ షెడ్యూల్డ్ కులాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గురువారం చంపాపేటలో కేక్ కట్ చేసి శాలువా కప్పి ఘనంగా జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్ టి ఐ రక్షక్ ఉమ్మడి జిల్లాల ఇంచార్జి పగడాల దేవయ్య, నార్కట్ పల్లి స్టూడెంట్ వెల్ఫేర్ అసోసియోషన్ అధ్యక్షుడు మామిళ్ళ సత్తిరెడ్డి, నాగిళ్ల రమేష్, శ్రీనివాస్, కిషన్ నాయక్, డేవిడ్, నర్సింగ్, సుమన్,



సైదులు, మహేష్, కృష్ణ, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# డాల్ఫిన్ బేకరీలో కుళ్ళిన కేక్ లు

- ఫోన్ చేసిన లిఫ్ట్ చేయని ఫుడ్ ఇన్స్పెక్టర్.
- బేకరీలో కేక్ లను పరిశీలించిన సానిటరీ ఇన్స్పెక్టర్.
- దుకాణాన్ని సీజ్ చేయాలని బాధితుల డిమాండ్.




ఆర్మూర్, ఫిబ్రవరి 01 వాస్తవ తెలంగాణ న్యూస్: ఆర్మూర్ పట్టణం బాలాజీ పెట్రోల్ పంపు ఎదురుగా నున్న డాల్ఫిన్ బెంగళూర్ బేకరీలో కుళ్ళిన కేక్ లు విక్రయించడంతో పలువురికి అస్వస్థత అయింది. గురువారం పుట్టినరోజు వేడుకల కోసం తీసుకెళ్లిన కేక్ ను తిన్న వారికి కడుపులో వికారం అయింది. డాల్ఫిన్ బెంగళూరు బేకరీలో కుళ్ళిన కేక్ లు విక్రయించడంతో దుకాణ యజమానికి కుళ్ళిన కేక్ ను చూపించారు. బాధితులు కుళ్ళిన కేక్ ను చూయించిన యజమాని పట్టించుకోక నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చారు. ఫుడ్ ఇన్స్పెక్టర్ విజయలక్ష్మి కి ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదు. దీంతో తార్య నాయక్ కు ఫోన్ చేసిన లిఫ్ట్ చేయలేదు. ఫుడ్ ఇన్స్పెక్టర్ వచ్చి బేకరీ దుకాణాన్ని సీజ్ చేయాలని బాధితులు డిమాండ్ చేశారు. కుళ్లిన కేక్ తినడంతో బాధితులకు గొంతులో నొప్పి కావడంతో ఆస్పత్రిలో చికిత్స చేయించుకున్నారు. దీంతో ఆర్మూర్ ఇన్చార్జి కమిషనర్ భూమేశ్వర్, సానిటరీ ఇన్స్పెక్టర్ మహేష్ కు ఫిర్యాదు చేయడంతో బేకరీ దుకాణానికి వచ్చి కుళ్ళిన కేకులను పరిశీలించారు. ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్న బేకరీ దుకాణం యజమానిపై చర్యలు తీసుకోవాలని బాధితులు డిమాండ్ చేశారు. బేకరీ దుకాణాన్ని సీజ్ చేయాలని పలువురు



# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరుగా హర్హులైన ప్రతి ఒక్కరు నమోదు చేసుకోవాలి

**నోముల ఉపేందర్**

అడ్డగూడూరు ( వాస్తవ తెలంగాణ): యాదాద్రి భువనగిరి జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం అడ్డగూడూరు పట్టణానికి చెందిన పట్టభద్రులు అందరు గతంలో ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేసిన మళ్లీ దరఖాస్తు దరఖాస్తు చేసుకున్న వాళ్లకే ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటు వేసే అవకాశం ఉంటుందని అడ్డ గూడూరు పట్టణానికి చెందిన పట్టభద్రుడు నోముల ఉపేందర్ తెలియజేశారు, మండల పరిధిలో డిగ్రీ పూర్తి చేసిన పట్టభద్రులు 01/ 11/2020 నాటికి డిగ్రీ ఉత్తీర్ణులు అయినవారు, అడ్డగూడూరు తాహశీల్దార్ కార్యాలయంలో ఫిబ్రవరి. 06. 2024 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు, ఇట్టి దరఖాస్తు కావాల్సిన పత్రాలు డిగ్రీ మెమో, ఓటర్ ఐడి కార్డు, ఆధార్ కార్డు, పాస్ ఫోటో, లతో గెజిటెడ్ ఆఫీసర్ తో సంతకం చేయించుకుని తాహశీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాల్సిందిగా కోరారు



# రామగుండం సీపీగా తరుణ్ జోషికి బాధ్యతలు

రామగుండం,వాస్తవ తెలంగాణ న్యూస్,పెద్దపల్లి జిల్లా మల్టీ జోన్ వన్ ఐజి తరుణ్ జోషికి రామగుండం పోలీస్ కమిషనర్ గా అదనపు బాధ్యతలు అప్పగిస్తూ రాష్ట్ర డీజీపి రవి గుప్త గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. రామగుండం సీపీగా పనిచేస్తున్న రెమా రాజేశ్వరిని అత్యవసరంగా రిలీవ్ అయి తరుణ్ జోషికి బాధ్యతలు అప్పగించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. రేమా రాజేశ్వరిని వుమెన్ సేఫ్టీ డిఐజిగా బాధ్యతలు స్వీకరించాలని ఆదేశించారులి.




# పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ ప్రజల్లో అవగాహన పెంపొందించాలి

**పోస్టల్ సూపరిండెంట్ వడ్లమూడి వెంకటేశ్వర్లు..**

సూర్యాపేట టౌన్,ఫిబ్రవరి 01 ( వాస్తవ తెలంగాణ న్యూస్) :తక్కువ ప్రీమియంతో ఎక్కువ లాభాలున్న పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ ను ప్రజల్లో అవగాహన పెంపొందించాలని పోస్టల్ సూపరిడెంట్ వడ్డమూడి వెంకటేశ్వర్లు బిపిఎం, ఎబిపిఎంలకు సూచించారు. పోస్టల్-లైఫ్ ఇన్సురెన్స్ డే సందర్భంగా గురువారం స్థానికసూర్యాపేట హౌజింగ్ బోర్డులోని పోస్టల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. 192 సంవత్సరాల క్రితం ఏర్పడ్డ పోస్టల్ లైఫ్ఇన్సూరెన్స్ బిపిఎం, ఎబిపిఎంల సహకారంతో విజయవంతంగా మనుగడ సాగిస్తుందన్నారు. పోస్టల్ లైఫ్ ఇన్సురెన్స్ డే సందర్భంగా ఈ ఒక్క రోజు జిల్లాల్లోని నాలుగు డివిజన్లలో 4కోట్లు,ఒక్కో డివిజన్ కు రూ. కోటి లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరం మార్చి నాటికి రూ 100కోట్లు లక్ష్యం సాధించాలన్నారు. బిపిఎం, ఎబిపిఎంలు విస్తృతంగా పని చేసి



అనుకున్నలక్ష్యాన్నిచేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ పోస్టుమాస్టర్.బి.సుధా, పబ్లిక్ రిలేషన్ ఇన్స్పెక్టర్ జి సైదులు, బిపిఎం, ఎబిపిఎంలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కల్లుగీత కార్మిక క్యాలెండర్ ను ఆవిష్కరించిన విగ్రాం శ్రీనివాస్ గౌడ్

సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో రిపోర్టర్ ఫిబ్రవరి 01 వాస్తవ తెలంగాణ న్యూస్:సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో శంకర్ పేట్ మండల పరిధిలోని గురువారం శంకరంపేట మండల కేంద్రంలోని విగ్రాం రామా గౌడ్ పీపుల్స్ వెల్ఫేర్ ట్రస్ట్ చైర్మన్. మాజి కేంద్ర ఫుడ్ కార్పొరేషన్ డైరక్టర్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు విగ్రాం శ్రీనివాస్ గౌడ్ చేతుల మీదుగా కల్లు గీత కార్మిక సంఘం వార్షికోత్సవ క్యాలెండర్ ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో కల్లు గీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అంజ గౌడ్. మండల బాధ్యులు సురేందర్ గౌడ్. %ఖ+ఖూ% డివిజన్ కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్. క్రిష్ణ మూర్తి. జిన్నా అశోక్. సంతోష్ కుమార్ అరవింద్ గౌడ్.



కృష్ణ గౌడ్. నాగరాజ్. దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ ను సన్మానించిన మాజీ వైస్ ఎంపీపీ బద్దుల ఉమా రమేష్ యాదవ్

రామన్నపేట - వాస్తవ తెలంగాణ న్యూస్ :రామన్నపేట మండలంలోని బోగారం గ్రామంలో గ్రామ సర్పంచ్ అంతటి పద్మా రమేష్ గౌడ్ తన ఐదు సంవత్సరాల పరిపాలన పూర్తి చేసుకున్న సందర్భంగా రామన్నపేట మాజీ వైస్ ఎంపీపీ బత్తుల ఉమా రమేష్ యాదవ్ సర్పంచ్ ను శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు. టిఆర్ఎస్ నాయకులు మధ్యపూరి పద్మయ్య యాదవ్ పబ్బు ధనుంజయ గౌడ్ కదారి మల్లేశం తదితరులు పాల్గొన్నారు.



# కూసుమంచి మండలంలో సర్పంచులకు వీడ్కోలు సమావేశము సన్మానము





కూసుమంచి వాస్తవ తెలంగాణ :కూసుమంచి మండలంలోని గ్రామ సర్పంచ్ లకు ఘనంగా నిర్వహించిన వీడ్కోలు సన్మాన కార్యక్రమంలో ఎంపీపీ (01.02.2024) ఐదు సంవత్సరాల పదవీ కాలాన్ని విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా కూసుమంచి మండలంలోని సర్పంచ్ లకు సన్మానం చేసిన కూసుమంచి మండలం ఎంపీపీ బానోత్ శ్రీనివాస్ నాయక్ ఈ కార్యక్రమంలో కూసుమంచి ఎంపిటిసి మాదాస్ ఉపేందర్, పెరకసింగారం ఎంపీటీసీ మోదుగు వీరభద్రం, కల్లూరు గూడెం సొసైటీ చైర్మన్ వాసంశెట్టి వెంకటేశ్వర్లు ఎంపీడీవో రామారావు, గట్టు సింగారం మాజీ సర్పంచ్ చాట్ల పరశ్ రామ్, మరియు ఎంపీడీవో కార్యాలయం సిబ్బంది, గ్రామ సెక్రటరీలు అందరు పాల్గొన్నారు.

# ఒక తల్లికి పుట్టకపోయిన ఇద్దరి ఆలోచన ఒకటే

గారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో రిపోర్టర్ ఫిబ్రవరి 01 వాస్తవ తెలంగాణ న్యూస్ :సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో నాగలిగిద్ద మండలం ఎర్రబోగూడ గ్రామానికి చెందిన మజ్కూరి నర్సయ్య గారికి గుండె శాస్త్ర చికిత్స నిమిత్తం రెండు యూనిట్లు బ్లడ్ అవసరం ఉన్నందున వారికి నా విన్నపాన్ని మన్నించి రేగోడు మండలం లింగపల్లి గ్రామానికి చెందిన పట్లోళ్ల బాలాజీ రావు ఒక తల్లికి పుట్టక పోయిన ఇద్దరి ఆలోచనలు ఒకటే ఇద్దరి ప్రయాణం ఒకటే.. గమ్యం ఎంత వరకు అని కాకుండా బతికి ఉన్నన్ రోజులు ఏదో ఒక విధంగా సహాయం చేయాలి అన్న ఆలోచన ఒకటే మనం బతుకుతూ 10 మందిని బతికించాలన్న సంకల్పం ఒకటే. ఉదయం, రాత్రి అని తేడా లేకుండా ఏ సమయంలో అయినా, ఏప్రదేశంలో అయినా రక్తం అవసరం అని సమాచారం రాగానే వెంటనే స్పందిస్తూ అవసరమైతే రక్తదానం చేస్తూ కొన్ని వందల మందితో రక్తదానం చేపిస్తూ, వేల సంఖ్యలో ప్రాణాలు కాపాడి నేత ఆదర్శంగా నిలుస్తున్నారు. గ్రామానికి చెందిన మల్లయ్య అనే పేషెంట్ కు అత్యవసర చికిత్స



నిమిత్తం 2 యూనిట్స్ బిపాజిటివ్ ప్లేట్ లెట్స్ అవసరం అని డాక్టర్ సూచించారు. ది. ఈసందర్భంగా ఒకే సమయంలో అత్యవసర సమయంలో ప్లేట్ లెట్స్ దానం చేసే అవకాశం ఇచ్చిన భగవంతుడికి కృతజ్ఞతలు తెలిపారు.

# తమకు న్యాయం చేయాలి: ఎరుకల మంగమ్మ

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేయాలంటూ ఉత్తర్వులు జారీ చేసిన న్యాయమూర్తి: న్యాయవాది ఆత్మకూర్ శ్రీనాథ్

ఎల్బీనగర్ ఫిబ్రవరి : 01 : వాస్తవ తెలంగాణ : న్యూస్:తమకు ఎల్బీనగర్ నియోజకవర్గం మన్సూరాబాద్ సాయి సప్తగిరికాలనీలో 100 గజాల ప్లాట్ ఉందని, అందులో గుడిసె కట్టుకొని ఉంటున్నామని ఎరుకల మంగమ్మ తెలిపారు. గురువారం ఎల్బీనగర్ లోని రంగారెడ్డి జిల్లా కోర్టుల ఆవరణలో న్యాయవాది ఆత్మకూర్ శ్రీనాథ్ తో కలిసి మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఎరుకల మంగమ్మ మాట్లాడుతూ సాయి సప్తగిరి కాలనీకి ఉప్పు పృథ్వీరాజ్, ఆయన తండ్రి రామయ్యలు కొంతమందితో కలిసి డిసెంబరు 31వ తేదీ రాత్రి 10 గంటల సమయంలో అక్కడికి చేరుకొని తమ గుడిసెలోని సామానును బయటపడేసి, గుడిసెను పూర్తిగా ధ్వంసం చేసి కాల్చివేసినట్లు తెలిపారు. తమ స్థలంలో గుడిసె వేసుకొని నివసిస్తున్నామని, తమ గుడిసెను కూల్చొద్దని బతిమిలాడినా వారు వినకుండా గుడిసెను కూల్చివేసి, కాల్చివేశారని ఆవేదన వ్యక్తం చేశారు. అంతటితో ఆగకుండా తనను, తన భర్త ఎరుకల లక్ష్మన్నను బూతులు తిడుతూ, కులం పేరుతో దూషించారని తెలిపారు. ఈ విషయమై న్యాయవాది ఆత్మకూర్ శ్రీనాథ్ ద్వారా రంగారెడ్డి జిల్లా కోర్టును ఆశ్రయించడం జరిగిందని వివరించారు. తమకు జరిగిన అన్యాయాన్ని పరిగణనలోకి తీసుకొని న్యాయమూర్తి దాడికి పాల్పడి, కులం పేరుతో దూషించిన ఉప్పు పృథ్వీరాజ్, అతని తండ్రి




రామయ్యలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేయాలని న్యాయమూర్తి ఆదేశాలు జారీ చేశారని న్యాయవాది ఆత్మకూర్ శ్రీనాథ్ తెలిపారు. తాను అగ్రకులానికి చెందినవాడిని అయినప్పటికీ బాధితులు మంగమ్మకు జరిగిన అన్యాయంపై పోరాటం చేస్తున్నానని పేర్కొన్నారు.



# ఆర్టీఐ లైవ్ న్యూస్ క్యాలెండర్ ను ఆవిష్కరించిన సరూర్‌నగర్ : ఎమ్మార్వో కృష్ణ

ఎల్బీనగర్, ఫిబ్రవరి 01: వాస్తవ తెలంగాణ : న్యూస్:ప్రజలకు, ప్రభుత్వానికి మీడియా వారధిగా నిలవాలని సరూర్‌నగర్ ఎమ్మార్వో కృష్ణ సూచించారు. ఆర్టీఐ లైవ్ న్యూస్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర-2024 క్యాలెండర్ ను సరూర్‌నగర్ ఎమ్మార్వో కృష్ణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సరూర్‌నగర్ ఎమ్మార్వో కృష్ణ మాట్లాడుతూ ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి, అధికారుల దృష్టికి తీసుకువచ్చేందుకు మీడియా సంస్థలు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ యాదగిరి, జర్నలిస్టులు తీగల శ్రీనివాస్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



# రామన్న పేట లో 12 మంది ప్రత్యేక అధికారులు

రామన్నపేట - వాస్తవ తెలంగాణ న్యూస్ :రాష్ట్రంలో సర్పంచ్ ల పదవి కాలం ముగిసింది. ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అధికారులను నియమించింది. రామన్నపేట మండలంలోని మొత్తం 24 గ్రామపంచాయతీలకు 12 మంది గెజిటెడ్ అధికారులను నియమించినట్లు ఎంపీడీవో జి, జలంధర్ రెడ్డి తెలిపారు. 2 గ్రామపంచాయతీల చొప్పున ఒక అధికారిని నియమించినట్లు పేర్కొన్నారు. నూతన అధికారులు గ్రామపంచాయతీలో రేపటినుండి విదుల్లో చేరనున్నారు.



# బాధిత కుటుంబానికి అండగా నిలిచిన మార్బుల్స్ అండ్ పాలిషర్స్ వర్కర్స్ యూనియన్

**- మరణించిన ఇరువురు కార్మికుల కుటుంబాలకు రూ లక్ష సాయం అందజేత**

సూర్యాపేట టౌన్,ఫిబ్రవరి 01( వాస్తవ తెలంగాణ న్యూస్) :మరణించిన మార్బుల్స్ పాలిషర్స్ వర్కర్స్ కుటుంబాలకు అండగా ఉండేందుకు సభ్యులంతా కలసి రూ లక్ష ఆర్థిక సహాయం అందజేసినట్లు మార్బుల్స్ అండ్ పాలిషర్స్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు దుబ్బ ప్రేమ్ కుమార్ తెలిపారు. గురువారం ఆ సంఘ కార్యాలయంలో ఇటీవల మరణించిన పల్లె బిక్కు కుటుంబానికి రూ 50 వేల ఆర్థిక సహాయాన్ని పోస్ట్ ఆఫీస్ లో ఆయన కుమార్తె రాణి పేర చేసిన డిపాజిట్ పత్రాలను భార్య సరస్వతికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సభ్యులుగా ఉండి ప్రమాదవశాత్తు మరణించిన కుటుంబాలకు బాసటగా నిలవాలని ఆలోచనతో ఈ ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరిగిందన్నారు. ఇటీవల మరణించిన బొజ్జ రాంబాబు కుమార్తె మేఘన పేరా 50 వేల రూపాయలు డిపాజిట్ చేసి భార్య స్వాతికి అందజెసినట్లు గుర్తు చేశారు. యూనియన్ సభ్యులంతా ఏకతాటిపై ఉంటూ సమస్యలు పరిష్కరించుకుంటూ కష్టసుఖాల్లో ఒకరికి ఒకరు అండగా నిలవాలని



ఆకాంక్షించారు. యూనియన్ ద్వారా అందించిన ఈ ఆర్థిక సహాయం బాధిత కుటుంబాలకు బాసటగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పోస్టల్ అధికారి సునీల్ కుమార్, సెక్రటరీ సిరపంగి బాలకృష్ణ, కోశాధికారి సురేష్, గౌరవ అధ్యక్షులు గ్యార శ్రీను, యూనియన్ సభ్యులు గ్యార విజయ్,నరసింహ,ప్రభాకర్, శ్యామ్,కమల్,రాజు,రమణ, బాలకృష్ణ, ఒగ్గు నాగరాజు, సుధాకర్,సుందర్,మధు,చిరంజీవి తదితరులు ఉన్నారు.

# సూర్యాపేట లో మీలా సత్యనారాయణ కాంస్య విగ్రహం నెలకొల్పుతాము

**సూర్యాపేట లో రవీంద్రభారతి నిర్మాణం చేస్తాను**
**మాజి మంత్రి, సూర్యాపేట నియోజకవర్గం ఇంఛార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి**

సూర్యాపేట టౌన్,ఫిబ్రవరి 01 ( వాస్తవ తెలంగాణ న్యూస్ ) :జాతీయ స్థాయిలో సూర్యాపేటకు పేరు తెచ్చిన ప్రముఖ పారిశ్రామిక వేత్త మీలా సత్యనారాయణ విగ్రహం సూర్యాపేట లో ఏర్పాటు చేయవలసిన అవసరం వుందని మాజీ మంత్రి, సూర్యాపేట నియోజకవర్గం ఇంఛార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు. సూర్యాపేట పట్టణంలో మీలా సత్యనారాయణ కాంస్య విగ్రహం నెలకొల్పుతామని ఆయన తెలిపారు. సుధాబ్యాంకు 24 వ వార్షికోత్సవం వేడుకలలో నిర్వహించిన త్యాగరాజ ఆరాధన ఉత్సవాలలో మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంగీతం అంటె మనుషులతో పాటు పశు పక్ష్యాదులు కూడ స్పందిస్తాయని, ఆవులు సంగీతం విని పరవశించి పోతాయని ఆయన అన్నారు. సూర్యాపేట పట్టణంలో చాలామంది కళాకారులు, కళాపోషకులు వున్నారని కళాకారులను ప్రోత్సాహించాలని అన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించుకోవడానికి రవీంద్ర భారతి లేకపోవడం దురదృష్టకరమని అన్నారు. గత ప్రభుత్వంలో రవీంద్రభారతి నిర్మాణం కోసం 25 కోట్లు మంజూరు అయినప్పటికీ నిర్మాణం కాలేదని, సూర్యాపేట లో రవీంద్ర భారతి నిర్మాణం చేస్తామని ఆయన అన్నారు. సుధాబ్యాంకు గత 24 సంవత్సరాల నుండి కస్టమర్ లకు మెరుగైన సేవలు అందిస్తూ,లాభాల భాటలో పయనిస్తుందని అన్నారు. సుధాబ్యాంకు ద్వారా గ్రామీణ ప్రాంతాలలో



వున్న పేదవారికి సహాయం చేయాలని, నిరుద్యోగ యుతకు స్వయం ఉపాధి కోసం రుణాలు ఇవ్వాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పోతు భాస్కర్, రాష్ట్ర అధికార ప్రతినిధి చకిలం రాజేశ్వరరావు, సుధాబ్యాంకు చైర్మన్ మీలా మహదేవ్, మేనేజింగ్ డైరెక్టర్ పెద్దిరెడ్డి గణేష్ జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఇమ్మడి సోమనర్సయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పెద్దిరెడ్డి రాజా, ప్రముఖ గాయని శోభారాజ్, సుధాబ్యాంకు వైస్ చైర్మన్ పొనుగోటి నిర్మల, డైరెక్టర్ లు భోనగిరి భాస్కర్, అనంతుల ప్రభాకర్, మీలా సందీప్, కామ్లేకర్ శంకర్ లాల్, చామల అశోక్, కక్కిరేణి చంద్రశేఖర్, భానావత్ సుజాత, అద్వకేట్ శశిధర్, గెల్లి అంజన్ ప్రసాద్, డీ.ఎస్ .వి.శర్మ,జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మాశెట్టి అనంతరాములు, మీలా వంశి,కొత్త మల్లికార్జున్,మంచాల రంగయ్య,తదితరులు పాల్గొన్నారు.

# రంగుల దివ్యాంగులకు వీల్ చైర్లు బహుకరణ

కూసుమంచి వాస్తవ తెలంగాణ జనవరి 1 :దివ్యాంగులకు వీల్ చైర్లు బహుకరణ. శ్రీ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఎనేబుల్ ఇండియా ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా %చీ=×% ఫౌండేషన్ వారి సహకారంతో కూసుమంచి మండలంలోని దివ్యాంగులకు వీల్ చైర్లు బహుకరణ చేయడం జరిగింది ఈ యొక్క వీల్ చైర్లు ఉపయోగించుకొని దివ్యాంగులు వారి రోజువారి పనులు చేసుకోవడానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని ఖమ్మం జిల్లా %చీ=×% ఫౌండేషన్ బాధ్యులు బండి నాగేశ్వరావు గారు అన్నారు రాబోయే కాలంలో దివ్యాంగుల సంక్షేమానికి ఎన్నారై ఫౌండేషన్ ఇంకా ఎన్నో కార్యక్రమాలు చేస్తుంది అని తెలిపారు ఈ కార్యక్రమంలో శ్రీ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ డైరెక్టర్ గడ్డం రాంబాబు గారు ఆఫీసర్ మల్లికార్జున్ మండలంలోని దివ్యాంగుల సోదరీ సోదరీమణులు




పాల్గొనడం జరిగింది.

# ప్రజలకి అందుబాటులో హెచ్పి తేజస్ పెట్రోల్ పంప్ ఎర్పాటు : సంస్థ యజమాని అమ్రిష్ మిశ్రా

మనోహరాబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : మనోహరాబాద్ మండలంలోని మనోహరాబాద్ గ్రామ శివారులోని రామాయపల్లి బిర్జు వద్ద నూతనంగా హిందుస్థాన్ పెట్రోలియం సంస్థ సహకారంతో తేజస్ ఫీల్లి%శీ%గ్ స్టేషన్ (పంపు) పేరుతో పెట్రోల్ పంపు ని ఏర్పాటు చేశారు, ఈ సందర్భంగా తేజస్ ఫీల్లి%శీ%గ్ స్టేషన్ యజమాని అమ్రిత్ మిశ్రా మాట్లాడుతూ చుట్టూ పక్క గ్రమ ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా నూతన హెచ్పి తేజస్ పిల్లింగ్ స్టేషన్ పెట్రోల్ పంపు (ఔట్ లేట్) తో కూడిన నాణ్యత గల పెట్రోల్ ,డీజిల్ , అందుబాటులోకి తీసుకువచ్చినట్టు తెలిపారు, జాతీయ రహదారిపై మాసాయిపేట నుండి మేడ్చల్ వరకు ఒక్క పెట్రోల్ బంకు కూడ లేకపోవడం తో మనోహరాబాద్ గ్రామ శివారులో నూతనంగా ఏర్పాటు చేసినట్టు తెలిపారు, ఈ కార్యక్రమంలో తేజ పిల్లింగ్ సంస్థ యజమానులు అమిత్ మిశ్రా , సూపర్వైజర్ ఎండి ఇస్మాయిల్ , సిబ్బంది రాజన్ తదితరులు



పాల్గొన్నారు

# అంక్సాపూర్ ఉన్నత పాఠశాలలో ఘనంగా వీడ్కోలు సమావేశం

ఆర్మూర్ ఫిబ్రవరి 01 వాస్తవ తెలంగాణ న్యూస్ : వేల్పూర్ మండలం అంక్సాపూర్ ఉన్నత పాఠశాల యందు ఈ విద్యా సంవత్సరంలో బదిలీ అయినా ఉపాధ్యాయులు జిహెచ్ఎం, ఎంఈఓ వనజా రెడ్డి , జిహెచ్ఎం దశందర్, దిలీప్ కుమార్, మధు బాబు లను మరియు ఈ నెలలో పదవి పూర్తి కాబోతున్న సర్పంచ్ ఎడ్ల. రాజేశ్వర్ రెడ్డి మరియు ఉప సర్పంచ్ రిక్క మధు, ఎంపీటీసీ రవీందర్ రెడ్డి మరియు దేగం రాము లను పూల మాలలతో మెమెంటో లతో పాఠశాల జిహెచ్ఎం ఆర్. మల్లేశ్వరి ఘనంగా వారిని సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా వీడ్కోలు పొందిన ఉపాధ్యాయుల సేవలను గుర్తుకు తెచ్చుకోవడం జరిగింది వీడ్కోలు పొందిన ఉపాధ్యాయులు వారి జ్ఞాపకాలను నెమరు వేసుకోవడం జరిగింది. సర్పంచ్, ఉప సర్పంచ్ జెడ్పిహెచ్ఎస్ పాఠశాలతో గల అనుభవాలను గుర్తుకు తెచ్చుకోవడం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక ఎంపీటీసీ రవీందర్ రెడ్డి ఎస్. ఎస్. సి. విద్యార్థుల కోసం అల్పాహారం కోసం పదివేల నగదును జిహెచ్ఎం ఆర్.మల్లేశ్వరి కి అందజేయడం జరిగింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయులను




ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం రవి చందర్, సునీత, పి.రఘునాథ్, జి. సుసంజస , రాజేంద్ర, కాంతయ్య, రాణి, ఎ .సునీత, పి ఈ టి గంగాధర్, జాన్సన్, వేణుగోపాల్ రెడ్డి మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## ముక్కామల వెంకన్నను పరామర్శించిన ఎమ్మెల్యే వేముల వీరేశం



రామన్నపేట - వాస్తవ తెలంగాణ న్యూస్ :హైదరాబాద్ :- అనారోగ్యంతో బాధపడుతు నాగోల్ లోని పవన్ సాయి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నకిరేకల్ మండలం గొల్లగూడెం గ్రామానికి చెందిన ముక్కాముల వెంకన్న ని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, ప్రముఖ వ్యాపారవేత్త కునూరి సాయికుమార్ గౌడ్ గురువారం పరామర్శించి, ప్రస్తుత ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు.

## దేవాదాయ భూముల్లో దేవాదాయ శాఖ అధికారుల విచారణ



కూసుమంచి వాస్తవ తెలంగాణ ఖమ్మం జిల్లా :కూసుమంచి మండలం జీళ్ళచెరువు సీతారామస్వామి దేవస్థాన ఆలయ భూముల్లో రెవెన్యూ, మైనింగ్, దేవాదాయ శాఖ అధికారుల విచారణ. పాల్గొన్న ఖమ్మం ఆర్డీవో, దేవాదాయ అసిస్టెంట్ కమిషనర్, మైనింగ్ ఏడీ, ఇరిగేషన్ డీఈ, తహసీల్దార్, దేవాదాయ శాఖ ఇన్స్ పెక్టర్, ఈవో, ఆర్ఐ, సర్వేయర్ లు.దేవాలయ భూముల్లో మట్టి తవ్వకాలు, అన్యాక్రాంతం పై అధికారుల క్షేత్రస్థాయి విచారణ.జాయింట్ సర్వే కు ఆదేశించిన ఆర్డీవో రెండు రోజుల్లో తెల్చేస్తామని ఆదేశించిన

## డాక్టర్ కూరెళ్లను సన్మానించిన విశ్వబ్రాహ్మణులు

రామన్నపేట - వాస్తవ తెలంగాణ న్యూస్ :భారత ప్రభుత్వం గణతంత్ర దినోత్సవం సందర్భంగా సాహిత్య విషిష్ఠ సేవలను గుర్తించి డా. కూరెళ్ళ విఠలాచార్యకు పద్మ శ్రీ 1 పురస్కారం ప్రకటించిన సందర్భంగా గురువారం వెల్లంకి గ్రామంలో రామన్నపేట మండల విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు మారోజు అనంత చారి ఆధ్వర్యంలో మండల విశ్వకర్మ విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా శాలువా పూల దండలతో సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీలు ఆకవరం మధుబాబు,కన్నెకంటి వెంకటేశ్వరాచారి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పద్మశ్రీ అవార్డు డాక్టర్ కూరెళ్ళ విఠలాచార్యకు ప్రకటించడం విశ్వబ్రాహ్మణ జాతికే గర్వకారణమని ఈ మండలాన్ని దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చిన గొప్ప వ్యక్తి అని ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్వర్ణకార సంఘం ఉపాధ్యక్షులు చోల్లేటి పాండురంగాచారి ఆకవరం శ్రీనివాసచారి,కాంజోజు శ్రీనివాసాచారి, గంధమోజు దశరథ



చారి,శ్రీరామోజు నరసింహచారి, మారోజు రాఘవాచారి,కాంజోజు పాండురంగ చారి,శుభకోటి శశి కృష్ణమాచారి,వెలకుర్తి నరసింహచారి,జానా చారి,శానగొండ పూర్ణ చారి,శానగొండ హేమంతు,మూసోజు నరేష్,చెన్నోజు శ్రీను,చెల్లేటి నరేష్చారి,తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేట పట్టణ టెంట్ హౌస్ అసోసియేషన్ కమిటీ ఎన్నిక

సూర్యాపేట టౌన్, ఫిబ్రవరి 01 (వాస్తవ తెలంగాణ న్యూస్) : సూర్యాపేట పట్టణ టెంట్ హౌస్ అసోసియేషన్ కమిటీ ని గురువారం నాడు పబ్లిక్ క్లబ్ నందు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పట్టణంలోని టెంట్ హౌస్ వ్యాపారులు సమావేశమై నూతన పట్టణ కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సూర్యాపేట పట్టణ టెంట్ హౌస్ అసోసియేషన్ కమిటీ అధ్యక్షులు గా యాపాల వెంకటరెడ్డి, ఉపాధ్యక్షులు గా పోలగాని క్రిష్ణ, ప్రధాన కార్యదర్శి గా సయిద్ బిన్ అలూద్, సహాయ కార్యదర్శి గా గోనె సందీప్, అదనపు కార్యదర్శి గా పిడమర్తి శంకర్, కోశాధికారి గా మిడిసినమెట్ల మురళి ఎన్నికైనారు. ఈ సందర్భంగా అధ్యక్షులు యాపాల వెంకటరెడ్డి మాట్లాడుతూ ప్రతి సభ్యులు అసోసియేషన్ సభ్యత్వం తీసుకోవాలని



అన్నారు. యూనియన్ నిర్ణయించిన ధరలు వసూలు చేయాలని అన్నారు. యూనియన్ తరపున సామాజిక సేవా కార్యక్రమాలు

## శుభకార్యములో పాల్గొన్న మేకల మల్లిబాబు

ఖమ్మం వాస్తవ తెలంగాణ ఖమ్మం: శుభకార్యంలో పాల్గొన్న మల్లి బాబు యాదవ్ : ఈరోజు కామేపల్లి మండలం రేపల్లె వాడ తండా కు చెందిన బానోత్ మంగు -సువార్త దంపతుల కుమార్తె లు చి.సలోమి, నీషశ్రీ ల స్తుతి కూడిక, చెవులు కుట్టు వేడుకలు కార్యక్రమం లో డీసీసీబీ డైరెక్టర్, కామేపల్లి మాజీ జెడ్పిటిసి మేకల మల్లి బాబు, యాదవ్ పాల్గొని చిరంజీవులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు.. ఈ సందర్భంగా అక్కడకు చేరిన కొంతమంది కాంగ్రెస్ పార్టీ అభిమానులు, సానుభూతిపరులు మల్లి బాబుని ఉద్దేశించి సుదీర్ఘ కాలంగా ప్రత్యక్ష రాజకీయాల్లో అనుభవం ఉన్న మీకు డిసిసిబి చైర్మన్ గా తప్పక అవకాశం ఇవ్వా ల్సిందేనని, తెలపగా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆశీర్వదిస్తే ఏ పదవైనా తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నానని , మల్లి బాబు యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలోఫాస్టర్. రేపోగు దేవరాజ్, ఎంపీటీసీ గుగులోత్



గబ్రు నాయక్, ఎల్ హెచ్ పి ఎస్ మండల అధ్యక్షులు భూక్య నాగేంద్రబాబు, దేగల ఉపేందర్,వీరన్న లాలు నాయక్, గుగులోతు శ్రీను, తేజావత్ రాందాస్, తేజవత్, రవి,తేజవత్ రమేష్ భానోత్ ,శ్రీను, గుగులోత్ శ్రీను,బానోత్ వీరన్న, రాములు తదితరులు

## కూసుమంచిలో డిగ్రీ కాలేజీ ఏర్పాటు చేయాలి

ఫిబ్రవరి 1 కూసుమంచి వాస్తవ తెలంగాణ న్యూస్ : కూసుమంచి మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలి.పిండి పోల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ఒకేషనల్ కొత్త బిల్డింగ్ ఏర్పాటు చేయాలి.నెలకొండపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల చుట్టూ పారి గోడ నిర్మించాలి, శ్రీ చైతన్య, నారాయణ లాంటి కార్పోరేట్ విద్యాసంస్థలను రద్దు చేయాలని, విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేకమైన కమిషన్ ను ఏర్పాటు చేయాలని పెండింగ్లో ఉన్న మెనూ బిల్లులను విడుదల చేయాలని హాస్టల్స్ మరియు గురుకులాల అద్దె భవనాలు తో నడుపుతున్న వాటిని సొంత భవనాలను ఏర్పాటు చేయాలని కేజీబీవీపీ హాస్టల్ సమస్యలు పరిష్కరించాలని కూసుమంచి మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయాలని %వా= దీ+ చీ=% అటానమస్ పీజీ కళాశాలకు సొంత బిల్డింగులు ఏర్పాటు చేయాలని పిండి పోల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఒకేషనల్ కొత్త బిల్డింగ్ ఏర్పాటు చేయాలి నెలకొండ పల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల చుట్టూ పారి గోడలు నిర్మించాలి మధ్యాహ్నం భోజనం కార్మికులకు పెండింగ్లో ఉన్న వేతనాలను తక్షణమే విడుదల చేయాలి ఈరోజు పిడిఎస్యు ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారికి వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా. %ూణూఖ% ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్స్ విడుదల చేయాలని పెండింగ్లో ఉన్న మెనూ బిల్లులను విడుదల చేయాలని హాస్టల్ విద్యార్థులకు పెరిగిన ధరలకు అనుకూలంగా మెస్ ఛార్జీలు పెంచాలని నడుపుతున్న హాస్టల్స్ మరియు గురుకులాలకు సొంత భవనాలు ఏర్పాటు చేయాలని ప్రతి మండల కేంద్రంలో ప్రభుత్వ



జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని ఖమ్మం జిల్లాలో జనరల్ యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని %వా= దీ+ చీ=% అటానమాస్ పీజీ కళాశాలకు సొంత భవనాన్ని ఏర్పాటు చేయాలని కేజీబీవి పీ హాస్టల్ సమస్యలు పరిష్కరించాలని గతంలో 2008లో డీఎస్సీలో ఉద్యోగం నియామకం పత్రాన్ని జారీ చేయుటకు గంట ముందు నియామకం నిలుపుదల చేసేవారు ఆర్థిక ఇబ్బందులు పడే వారికి తక్షణమే న్యాయం చేయాలని ఉమెన్స్ ఇంటర్ డిగ్రీ కళాశాలకు తగిన గదులు నిర్మించాలని వారు అన్నారు విద్యార్థుల దగ్గర నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు గుర్తింపు రద్దు చేయాలి. ప్రభుత్వ విద్యారంగా సమస్యలను పరిష్కరించాలని వారు అన్నారు. ఈ విద్యారంగ సమస్యను పరిష్కరించని యెడల %ూణూఖ% ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఉద్యమాలు నిర్వహిస్తామని ప్రభుత్వాలను హెచ్చరించారు.కార్యక్రమంలో పిడిఎస్యు ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు గోపి సాగర్ భాను గాంధీ శ్రీకాంత్ భాస్కర్ మణికంఠ తదితరులు పాల్గొన్నారు..

## ఘనంగా అభివృద్ధి ప్రదాత కు వీడ్కోలు

### ఉత్తమ గ్రామ పంచాయతీగా ఎన్నో అవార్డులు సాధించిన గ్రామ పంచాయితీ

### గ్రామ సేవకుడిగా పనిచేస సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి

రామన్నపేట - వాస్తవ తెలంగాణ న్యూస్ :సర్పంచ్ పదవి కాలం చివరి రోజు వరకు గ్రామ పంచాయతీ అభివృద్ధి కోసం అహర్నిశలు తపించి గ్రామ పంచాయతీ అభివృద్ధి కోసం సర్పంచ్ పదవి చేపట్టిన నుండి పదవి చివరి రోజు వరకు అహర్నిశలు కృషి చేశాడని గ్రామ పంచాయితీ పాలకవర్గం మరియు గ్రామస్థులు అభినందించారు. బుధవారం సాయంత్రం గ్రామ పంచాయితీ పాలక వర్గం ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డిను ఘనంగా సన్మానించారు. అనం తరం సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి మాట్లాడుతూ నేను గెలిచిన నాటి నుండి గ్రామంలో సుమారుగా 2.5కోట్ల రూపాయలతో పలు అభివృద్ధి కార్యక్రమాలను చేశాను. మా తాత- నానమ్మ ఎడ్ల వెంకట్ రెడ్డి పార్వతమ్మ జ్ఞాపకార్థం 80 లక్షల సొంత నిధులతో మోడ్రన్ గ్రామ పంచాయితీ భవనాన్ని గ్రామ ప్రజల సహకారంతో నిర్మించాను. రాజకీయ నాయకుడిలా ఆలోచించకుండా గ్రామ పంచాయతీ ఎలెక్షన్లో ఓట్లేసి గెలిపించిన ప్రజల రుణం తీర్చుకోవడానికి సేవకుడిగా పని చేశానన్నారు. వెల్లంకి గ్రామపంచాయతీని అభివృద్ధిలో పరుగులు పెట్టించానని ఉత్తమ గ్రామ పంచాయతీగా ఎన్నో అవార్డులను పొంది వెల్లంకి గ్రామపంచాయతీ పేరును తెలంగాణ రాష్ట్రంలో నలుమూలల చర్చించుకునేవిధంగా సర్పంచులకే ఆదర్శంగా నిలిచే విధంగా అభివృద్ధి కార్యక్రమాలను చేశానన్నారు. గ్రామ ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా, స్వలాభం ఆలోచించకుండా సర్పంచ్ పదవి చేపట్టిన నుండి పదవి కాలం చివరి రోజు వరకు అహర్నిశలు శ్రమించి చిరకాలం ప్రజల మనసులో స్థానాన్నిసం పాదించు




కున్నానన్నారు.గతంలో ఏ గ్రామ పంచాయతీలో జరగని అభివృద్ధి కార్యక్రమాలు గ్రామంలో జరిగిందన్నారు. వెల్లంకి గ్రామంలో నలుమూలల నుండి లింకు రోడ్లు, సీసీ రోడ్లు, డ్రైనేజ్ కాలువలు,పల్లె ప్రకృతి వనం, డంపింగ్ యార్డ్, రైతు వేదిక,స్మశాన వాటిక, విద్యుత్ స్తంభాలు, ఇలా అనేక కార్యక్రమంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత డా. -కురెళ్ల విఠలాచార్య, ఎంపీటీసీ ఎర్రోళ్ల లక్ష్మమ్మ, ఉప సర్పంచ్ రవ్వ అనసూయ వార్డు సభ్యులు కన్నెబోయిన రాజ లింగం, ఆవనగంటి నాగేష్, పోచబోయిన జయ లక్ష్మి, జినుక శాంతి, నకిరేకంటి ఎల్లయ్య, మండల సరిత, బొమ్మకంటి సరిత, గంట కరుణాకర్ రెడ్డి, ఎడ్ల సంజీవ రెడ్డి, గంజి భార్గవి, కరకంటి నరేష్ కార్యదర్శి పొలగోని యాదయ్య, కో ఆప్షన్ సభ్యులు తలారి పద్మ,పిట్ట మహేందర్ రెడ్డి, పాశం సతీష్ రెడ్డి, తూడి మురళి, దేష బోయిన రంగయ్య మరియు నాయకులు తాల్లపెల్లి సత్తి రెడ్డి, ఇడెం శ్రీనివాస్, పాశం రామ్ రెడ్డి, ఎడ్ల కృష్ణా రెడ్డి, కర్రె రమేష్,ఎడ్ల రామచంద్ర రెడ్డి, ఎడ్ల నరేందర్ రెడ్డి, వరికుప్పల భాస్కర్, వివిధ ఆలయాల చైర్మన్లు మరియు వివిధ సంఘాల నాయకులు గ్రామస్థులు పాల్గొన్నారు.

## టీపీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావుఇంటి వద్ద అల్పాహారం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

ఖమ్మం వాస్తవ తెలంగాణ జనవరి 1 రాయల నాగేశ్వరరావు నివాసంలో రెవిన్యూ,గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అల్పాహారం. టీపీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు గారు వారి నివాసంలో ఏర్పాటు చేసిన అల్పాహారం రాష్ట్ర మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారు స్వీకరించారు. అనంతరం శ్రీనివాస రెడ్డి గారిని రాయల నాగేశ్వరరావు గారు శాలువా తో సత్కరించటం జరిగింది. పాలేరు నియోజకవర్గంలో పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారి గెలుపు కోసం రాయల నాగేశ్వరరావు గారు కృషి చేసిన విషయం విదితమే.ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస రెడ్డి గారు రాయల నాగేశ్వరరావు గారి నివాసానికి రావడం



## వన్టౌన్ సిఐ ని కలిసిన ఆటో కార్మిక నాయకులు

జనవరి 1 ఖమ్మం వాస్తవ తెలంగాణ: 1టౌన్ సిఐ ని కలిసిన ఆటో యూనియన్ నాయకులు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఖమ్మం 1టౌన్ ఉదయ్ కుమార్ గారిని %×చీఖజ% ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ విప్లవ కుమార్ ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసి బోకే ఇవ్వడం జరిగింది ఆటో కార్మికులకు అండగా ఉండాలని అన్నారు. సిఐ మాట్లాడుతూ ప్రభుత్వానికి డిపార్ట్మెంట్ కు సహకరించాలని భాధ్యతో మెలగాలని అనుమానితులను గుర్తించి పోలిసు వారికి తెలియజేయాలని, ప్రయాణికులతో జాగ్రత్తగా మాట్లాడాలని అసౌకర్యాలు కల్పించకూడదని తెలిపారు ఈ కార్యక్రమంలో %×చీఖజ% ఆటో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు సైదులు ,కోశాధికారి



తోట సైదులు, నగర అధ్యక్షులు జంగిపల్లి ప్రసాద్ నాయకులు యం వెంకట్ నాయుడు ,పాష , అనంద్ భవన్ 1 ఆనంద్ భవన్ 2 అడ్డా ప్రెసిడెంట్స్ డ్రైవర్లు పాల్గొన్నారు

## బచ్చోడు గ్రామాన్ని నూతన మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలి

జనవరి 1 కూసుమంచి వాస్తవ తెలంగాణ:బచ్చోడు గ్రామాన్ని నూతన మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలిబిసిపిఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపంథా) పార్టీ ఆధ్వర్యంలో ఖమ్మం లోని రామ నర్సయ్య విజ్ఞాన కేంద్రంలో పాలేరు శాసనసభ్యులు, తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ, గృహ నిర్మాణ శాఖ మరియు సమాచార శాఖ మంత్రి పొంగులేటి. శ్రీనివాస్ రెడ్డి కి బచ్చోడు గ్రామాన్ని నూతన మండల కేంద్రంలో ఏర్పాటు చేయాలని. బోదకాలు ( ఫైలేరియా) బాధితులను వికలాంగులుగా గుర్తించి నెలకి 6000 రూపాయలు పెన్షన్ ఇవ్వాలని సదరం సర్టిఫికెట్లు అందజేయాలని. ఖమ్మం నుండి మధిర. సత్తుపల్లి. కొత్తగూడెం. భద్రాచలం. మణుగూరు. డిపోల నుండి( వయా) తిరుమలాయపాలెం. పిండిప్రోలు. దమ్మాయిగూడెం. బీరోలు. బచ్చోడు. కాకరవాయి. కోటపాడు. సోలిపురం. రాయిపాడు. సూర్యాపేట. నకిరేకల్. చౌటుప్పల్.(వయా తుంగతుర్తి, తిరుమలగిరి, జనగాం, భువనగిరి) హైదరాబాదు వరకు ఆర్టీసీ ఎక్స్ప్రెస్ బస్సులను నడిపించాలని. బచ్చోడు గంగ గుడి నుండి జూపెడవరకు. సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలని. బచ్చోడు హస్నాబాద్ మధ్యలో ఉన్న పెద్ద చెరువులు మినీ ట్యాంక్ బండ్ పర్యాటక కేంద్రంగా ఏర్పాటు చేయాలని. బచ్చోడు నుండి గైగోలపల్లి వరకు తారు రోడ్డు వేయాలని. బచ్చోడు నుండి తుమ్మగూడెం వరకు. బంధం పల్లి నుండి హస్నాబాద్ గ్రామాల వరకు తారు రోడ్డు వేయాలని. తదితర సమస్యలపై కూడిన వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగినది. 2023 లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బచ్చోడు గ్రామాన్ని మండలం చేస్తానని హామీ ఇచ్చిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారికి మరొకసారి వివరించడం జరిగినది మంత్రి సానుకూలంగా స్పందించి తప్పకుండా బచ్చోడు గ్రామాన్ని మండలం చేస్తానని మీరిచ్చిన మెమొరంలో అన్ని



సమస్యలను పరిష్కారం చేస్తానని అన్నారు. హరులైన పేదలందరికీ రేషన్ కార్డులు. ఆసరా పెన్షన్స్. ఇల్లు లేని వారికి ఇండ్లు ఇస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపంథా) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ పోటు రంగారావు. రాయల చంద్రశేఖర్. జిల్లా కార్యదర్శి కామ్రేడ్ గోకనపల్లి వెంకటేశ్వరరావు. బందెల వెంకయ్య. ఆర్ శివలింగం. కమ్మ కోమటి నాగేశ్వరరావు. ఆవుల అశోక్. ఎస్ వెంకటేశ్వర్లు. అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం (%ూా అ జూ ఎ ఎ o%) ఖమ్మం జిల్లా కార్యదర్శి తిమ్మి డి హనుమంతరావు. పులిగుజ్జు వెంకటస్వామి. కొత్తపల్లి వెంకటరెడ్డి. బానోత్ శంకర్. నా రెడ్డి నరసింహారెడ్డి. కొత్తపల్లి రాకేష్. తండా అంజయ్య. మందడి సీతారాంరెడ్డి. మీగడ సైదులు. మీగడ సత్యం. నా రెడ్డి కర్ణాకర్ రెడ్డి. నా రెడ్డి లింగారెడ్డి. తదితరులు పాల్గొన్నారు

## ఇంటింటి ప్రచారంలో దూసుకుపోతున్న పంజా కల్పన

వరంగల్ (వాస్తవ తెలంగాణ) :వరంగల్ పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పంజా కల్పన రోజు రోజుకు తనదైన శైలిలో వరంగల్ పార్లమెంటు పరిధిలోని అన్ని నియోజకవర్గాల లో ప్రచారం మొదలుపెట్టారు మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చారిటబుల్ ట్రస్ట్ పాలకుర్తి నియోజకవర్గం కోఆర్డినేటర్ గా ఉండి మహిళలకు అటు యువతకు ట్రస్టు తరఫున ఎంతో సేవ చేశారు బడుగు బలహీన వర్గాల కుటుంబం నుంచి వచ్చిన కల్పన ఆత్మధైర్యంతో ముందడుగు వేసి ప్రచారంలో ప్రతి గడప గడపను తట్టి ప్రత్యర్థి పార్టీలకు ముచ్చెమటలు పట్టిస్తున్నారు రాష్ట్రంలో పార్టీలన్నీ అభ్యర్థుల వేటలో ఉండగా తను మాత్రం ఒంటరి పోరాటం చేస్తూ గెలుపే లక్ష్యంగా ప్రచారంలో దూసుకుపోతున్నారు ప్రతిరోజు ఉద్యోగ ఉపాధ్యాయ మరియు కుల సంఘాల ప్రతినిధులను కలుస్తూ వారందరి మద్దతు



కూడా గ ట్టుకుంటున్నారు తన తండ్రి ఆర్టీసీ ఎంప్లాయిగా తల్లి అంగన్వాడి టీచర్ గా తన విద్యార్థుల తల్లిదండ్రుల సంపూర్ణ మద్దతు తనకే ఉంటుందని వరంగల్ పార్లమెంట్ ఎన్నికలలో భారీ మెజారిటీతో గెలిచి పార్లమెంటులో అడుగుపెట్టి అన్ని వర్గాల ప్రజలందరికీ సేవ చేయాలనే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నారు

# గద్దర్ అవార్డులు ప్రకటించిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు

పాలకుర్తి, ఫిబ్రవరి 1 (వాస్తవ తెలంగాణ):నంది అవార్డులను ప్రజాయుద్ధ నౌక గద్దర్ అవార్డులుగా మార్చినందుకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విముక్త చిరుతల పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డా.జిలుకర శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపాడు. గురువారం హన్మకొండలోని జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన రాష్ట్ర కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణలో గత యాభై యేండ్లుగా జరిగిన పరిణామాలలో గద్దర్ ప్రమేయం వుందని ఆయన అన్నాడు. భూస్వామ్య దోపిడీకి వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో ఆయన కవిగా, వాగ్గేయకారుడిగా కీలకంగా పనిచేశాడని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో ఆయన క్రియాశీలంగా పని చేశాడని గుర్తు చేసుకున్నారు. రాష్ట్రం అవతరించిన తర్వాత బిఆర్ఎస్ పాలనలో తెలంగాణ ఉద్యమ ఆశలు, ఆశయాలు నెరవేరలేదని, దొరల పాలనకు వ్యతిరేకంగా ఆయన చివరి క్షణం వరకు పోరాడారు. ఆయన పోరాటాన్ని, త్యాగాలను కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించి గౌరవించడం సంతృప్తిని కలిగించిందని డా.జిలుకర శ్రీనివాస్ అన్నారు. గద్దర్ జయంతిని అధికారికంగా నిర్వహించడమే గాకుండా నంది అవార్డులను ఇప్పటి నుండి గద్దర్ అవార్డులుగా ఇస్తామని



ప్రకటించి రేవంత్ రెడ్డి అన్ని వర్గాల హృదయాలను గెలుచుకున్నాడని డా.జిలుకర శ్రీనివాస్ అన్నాడు. విముక్త చిరుతల పార్టీ రేవంత్ రెడ్డికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతుందని అన్నాడు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మచ్చ దేవేందర్ అధ్యక్షత వహించగా, రాష్ట్ర జనరల్ సెక్రెటరీ చెరిపెల్లి ఆనంద్, రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ కిరణ్ కుమార్, హన్మకొండ జిల్లా అధ్యక్షుడు అంబాల అనిల్, వరంగల్ జిల్లా అధ్యక్షుడు కన్నాల రవి, జనగాం జిల్లా అధ్యక్షుడు బొట్టు శ్రీధర్, గద్దర్ ఫౌండేషన్ సభ్యులు సుంకరి బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఎంపి పీ ఎంపీలకు కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తింపు కల్పించాలి

### రాష్ట్ర ఆర్ఎంపి పిఎంపి వర్కింగ్ ప్రెసిడెంట్ పసునూరి సత్యనారాయణ



దేవరుప్పుల (వాస్తవ తెలంగాణ) ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్రామీణ వైద్యులను ఆదుకోవాలని ఆర్ఎంపి పిఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పసునూరి సత్యనారాయణ తెలిపారు.గత టిఆర్ఎస్ ప్రభుత్వం ఆర్ఎంపి పి.ఎం.పి గ్రామీణ వైద్యులపై సవితి తల్లి ప్రేమ కనీసం ఆనాటి ముఖ్యమంత్రి కెసిఆర్ దర్శనం కూడా భాగ్యమాయని అన్నారు. పది సంవత్సరాలు ఎన్నో సార్లు ఆరోగ్యశాఖ మంత్రులను. ప్రతి ఎమ్మెల్యేలు మంత్రులను ఆర్ఎంపీ సమస్యలపై వారికి సన్మానాలు తప్ప మా సమస్యలు పట్టించుకోలేదని ఆవేదన తో ఆర్ఎంపీలు విసుకు చెందినరని అన్నారు. మాలో మాకు విభేదాలు సృష్టించి సంఘాలను విడదీసే ప్రయత్నం చేశారని. ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాథమికంగా 2008లో సంవత్సరం కాలం పాటు ట్రైనింగ్ అయినప్పటికీ.ప్రభుత్వం నుండి గుర్తింపు ఇవ్వక. ఆర్ఎంపీలను మభ్యపెట్టిన ప్రభుత్వం. చివరకు గ్రామీణ వైద్యులకు గుర్తింపు ఇవ్వకుండా గద్దె దిగిన ప్రభుత్వమని అన్నారు. అందుకే టిఆర్ఎస్ పార్టీని రాష్ట్ర ప్రజలు దూరం పెట్టారని. నిండు అసెంబ్లీలో 428 జీవో ఇచ్చిన చెప్పుడు వరకే కానీ ఆర్ఎంపీలకు అమలు చేయ-ంలేదని అన్నారు.ఇప్పటికైనా అడగకుండానే ఆర్ఎంపి సమస్యలను తెలుసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్ఎంపీల యొక్క సమస్యలను. పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్రంలో ఉన్న 55,000 మంది గ్రామీణ వైద్యులు కోరుకుంటున్నారు.ప్రతి గ్రామీణ వైద్యుడు ఎన్నో సంవత్సరాల నుండి గ్రామాలలో. 30 40 .సంవత్సరాలు ప్రాథమిక వైద్యం చేస్తున్నప్పటికీ ఇంతవరకు ప్రభుత్వం నుండి ఎలాంటి గుర్తింపు ఇవ్వకపోవడం. గ్రామీణ వైద్యులు ఎంతో ఆవేదన గురి అవుతున్నామని అన్నారుకాంగ్రెస్ హయాంలో తప్పకుండా గ్రామీణ వైద్యుల సమస్యలను ఈ ప్రభుత్వం ఇచ్చి

# ఎమ్మెల్యే యశస్విని రెడ్డి స్పందించాలి

### -వెలుగు స్కూలుపై ఎమ్మార్వో కు వినతి

పాలకుర్తి ఫిబ్రవరి 1(వాస్తవ తెలంగాణ): పాలకుర్తి యువజన కాంగ్రెస్ కార్యకర్తలు గ్రామంలోని వెలుగు స్కూల్ యొక్క ప్రహరీ గోడ కూలిపోవడంతో పందులు కుక్కలు రావడం పాఠశాలలోకి వెళు ్తన్నాయని కామరపు సునీల్,ఆకుల నాగరాజు గాంధారి శ్రీనివాస్ ఎమ్మార్వో దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. వెంటనే స్పందించాలని విజ్ఞప్తి చేశారు. విద్యార్థినిల శ్రేయస్సు దృష్ట్యా తక్షణమే సెక్యూరిటీ ఉండేవిధంగా కాంపౌండ్ పెద్దదిగా నిర్మించాలని గ్రామ ప్రజలు, విద్యార్థినిల తల్లిదండ్రులు పత్రిక ద్వారా ఎమ్మెల్యేకి విజ్ఞప్తి చేస్తున్నారు.



# మెడికల్ హెల్త్ ఔ ట్ కాంట్రాక్టర్ ఎంప్లాయిస్ ట్రె డ్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా గడ్డం రాజ్ కుమార్ ఎన్నిక

దేవరుప్పుల (వాస్తవ తెలంగాణ) తెలంగాణ రాష్ట్ర మెడికల్ హెల్త్ అవుట్ సోర్సింగ్ కాంట్రాక్టు ఎంప్లాయిస్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర కమిటీ అధ్యక్షులు దుర్గం శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన నూతన కమిటీ ఎన్నికలో బాగంగా ఉపాధ్యక్షులు గా గడ్డం రాజ్ కుమార్ఎన్నిక హైదరాబాద్ లో జరిగిన నూతన తెలంగాణ మెడికల్ హెల్త్ ఔట్ సోర్సింగ్ కాంట్రాక్టు ఎంప్లాయిస్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర కమిటీలో దేవరుప్పుల మండలంలోని అప్పిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన చెందిన గడ్డంరాజ్ కుమార్ ను రాష్ట్ర ఉపాధ్యక్షులు గా నియమించడం జరిగింది. ఈ నూతన కమిటీ అధ్యక్షులు దుర్గం శ్రీనివాస్ అధ్యక్షులతోపాటు పలువురు శుభాకాంక్షలు తెలిపారు



# వచ్చే విద్యా సంవత్సరం నుంచి ప్రభుత్వ జూనియర్ ,డిగ్రీ కళాశాలలు ప్రారంభం అయ్యేనా.

### -ప్రభుత్వాలు మారిన పాలకుర్తి ఎమ్మెల్యేల తీరు మారేనా

పాలకుర్తి ఫిబ్రవరి 1 (వాస్తవ తెలంగాణ):నియోజకవర్గం ఏర్పాటు కానుండి స్థానికేతరులు, స్థానిక ప్రజా ప్రతినిధుల ఏలుబడిలో పాలకుర్తి అభివృద్ధి శూన్యం.విద్యార్థుల మౌలిక,నాణ్యమైన, ఉన్నతమైన చదువు కల్పించ్చడంలోస్థానిక ఎమ్మెల్యేలువిఫలమవుతున్నారు.మాటలతో మభ్యపెట్టి ఓట్లు దండుకుని పదవులు అనుభవిస్తూ పాలకుర్తి మండల పేద విద్యార్థుల బంగారు భవిష్యత్తును గాలికి వదిలేస్తున్నారు.పదవ తరగతి అయిపోయిన పేద విద్యార్థుల తల్లిదండ్రులు సుదూర ప్రాంతాలలో ఉన్న కార్పొరేట్ కళాశాలలో లక్షల రూపాయల ఫీజులు చెల్లించి చదివించే స్తోమత లేక పిల్లలను మధ్యలో చదువుమాన్పివేస్తున్నారు.మండలంలో పదో తరగతి మించి ఉన్నత విద్య చదివే సౌకర్యాలు లేకపోవడం నాయకుల అసమర్థత గానే చెప్పుకోవచ్చు.ఇప్పటికైనా వచ్చే విద్య సంవత్సరం గాను కాలేజీల నిర్మాణం చేసి విద్యార్థులకు అందుబాటులోకి



తీసుకురావాలని స్థానిక ఎమ్మెల్యేను పాలకుర్తి బీజేపీ పట్టణ శాఖ ద్వారా డిమాండ్ చేస్తున్నామని సంపత్ తెలిపారు.

# వీఆర్ఏ లకు నియామక ఉత్తర్వులు జారీ చేయాలని వినతి



వీఆర్ఏల సంఘం జిల్లా అధ్యక్షులు చింత శివ :దేవరుప్పుల (వాస్తవ తెలంగాణ ) మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో గురువారం వీఆర్ఏల వారసులకు నియామకపు ఉత్తర్వులు ఇప్పించాలని దేవరుప్పుల వీఆర్ఏల సంఘం మండల అధ్యక్షులు పిట్టల రవి ఆధ్వర్యంలో వీఆర్ఏలు డిప్యూటీ తహసీల్దార్ నవీన్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వీఆర్ఏల సంఘం జిల్లా అధ్యక్షులు చింత శివ మాట్లాడుతూ గత రాష్ట్ర ప్రభుత్వం 26 జూలై 2023న వీఆర్ఏ లను రెగ్యులర్ చేస్తూ 81, 85, 98 జీవోలు జారీ చేసిందని, దీని ప్రకారం 21 సంవత్సరాలు నిండిన 3,797 మంది వీఆర్ఏల వారసులకు చదువులను బట్టి జూనియర్ అసిస్టెంట్ రికార్డ్ అసిస్టెంట్ అటెండర్ క్యాడర్ నిర్ణయించారు. నేటికీ ఆరు నెలలు గడుస్తున్న మాకు ఇంత వరకు నియమాక ఉత్తర్వులు ఇవ్వకపోవడంతో మా కుటుంబాలన్నీ మానసికంగా, శారీరకంగా, ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఇకనైనా ప్రభుత్వం నియమాక ఉత్తర్వులు జారీ చేసి మా కుటుంబాలను ఆదుకోవాలని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చెప్పాల మహేష్, సభ్యులు సింగారపు బిక్షపతి, చిక్కుడు మహేందర్, నీరటి మధుసూదన్, సింగారపు రాంనర్సయ్య, నీరటి అబ్బయ్య, దండు రవికుమార్, పి రామకృష్ణ, 61 సంవత్సరాలు నిండిన వీఆర్ఏలు పాల్గొన్నారు.

# పదవులు కాదు చేసిన అభివృద్ధే శాశ్వతం

### -కన్నీటి పర్యంతమైన పాలకవర్గం

పాలకుర్తి ఫిబ్రవరి 1 (వాస్తవ తెలంగాణ):పాలకుర్తి మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ మరియు ఉప సర్పంచ్ మరియు పాలక వర్గం ,కో అప్షన్ ల పదవి కాలం నేటితో ముగియనున్న సందర్భంగా పదవులు అనేది నీటి మీద బుడగ లాంటిదని పదవులు అనేవి వస్తుంటాయి , పోతుంటాయని ప్రజల గుండెల్లో ఎల్లప్పుడూ గుర్తుండేలా వుండాలని కన్నీటి పర్యంతమ-య్యారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ వీరమనేని. యకాంతా రావు, ఉప సర్పంచ్ తరాల చంద్రబాబు, ఎంపీటీసీ లు,వార్డ్ సభ్యులు,కో




అప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

# వీడ్కోలు సమావేశంలో సర్పంచ్ పాలకవర్గం

దేవరుప్పుల (వాస్తవ తెలంగాణ) మండలంలోని లక్ష్మణ్ తండా గ్రామపంచాయతీ పరిధిలో సర్పంచ్ మరియు పాలకవర్గం యొక్క వీడ్కోలు సమావేశం ఘనంగా నిర్వహించడం జరిగింది. గత ఐదు సంవత్సరాలలో సర్పంచ్ పాలకవర్గం చేసిన పనులను గుర్తు చేసుకుంటూ భవిష్యత్తులో చేయవలసిన పనులను సకాలంలో పూర్తి చేసే విధంగా చర్చించుకుంటూ గ్రామపంచాయతీ ప్రజలందరూ కలిసి సర్పంచ్ పలకా వర్గ సభ్యులను అందరిని ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ బండ మధు , మండల కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు భుక్య సజ్జన్ నాయక్ ,గ్రామ పార్టీ అధ్యక్షులు దంజు , మీట్యా నాయక్ , రవి, తదితరులు పాల్గొన్నారు



# సర్పంచుల ఆత్మీయ వీడ్కోలు సమావేశంలో పాల్గొన్న ఎంపీపీ




దేవరుప్పుల ( వాస్తవ తెలంగాణ ) దేవరుప్పుల మండల ఎంపీపీ బస్వ సావిత్రి ఆధ్వర్యంలో గురువారం మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు కలిసి ఆత్మీయ వీడ్కోలు సమావేశం ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా సర్పంచులు మాట్లాడుతూ . మేము గత ఐదు సంవత్సరాలు కాలం నుండి గ్రామపంచాయతీ కోసం ఎంతో కృషి చేశామని గ్రామపంచాయతీలో ఉండే పలు సమస్యలను పరిష్కరించామని మాట్లాడారు . మండల సర్పంచులు ఉప సర్పంచ్ వార్డ్ నెంబర్లు అందరిని పూలమాలతో శాలువలతో చిన్న మడూరు సర్పంచ్ వంగ పద్మ, ధర్మ గడ్డ సర్పంచ్ గుగులోతుసునీత, గొల్లపల్లి సర్పంచ్ కోనేటి సుభాషిని, మునుపాడు సర్పంచ్ మధు, నిర్మల సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, పలు గ్రామాల సర్పంచులను. సత్కరించారు.



# ధరణి కాలనీ నూతన కమిటీని సన్మానించిన కార్పొరేటర్ సుభాష్ నాయక్

మేడిపల్లి (వాస్తవ తెలంగాణ):మేడిపల్లి ధరణి కాలనీలో నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన మంచాల ప్రకాష్, కార్యదర్శి తండ శ్రీనివాస్ గౌడ్, కోశాధికారి పసల చెన్నారెడ్డి మరియు నూతన కమిటీ సభ్యులను ఈరోజు కార్పొరేటర్ సుభాష్ నాయక్ సన్మానించారు. సుభాష్ నాయక్ మాట్లాడుతూ దరణి కాలనీ అభివృద్ధిలో నా శ-యాశక్తుల కృషీ చేస్తాను అని కమిటీకి సభ్యులకు కాలనీ ప్రజలకు తెలిపారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు పగడాల బాలరాజు, కార్యదర్శి వరికల శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ సురేందర్ రెడ్డి, ఎస్సీ కాలనీ అధ్యక్షులు రాధా కిషన్, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# నెహ్రూ యువ కేంద్ర సంఘటన ఎన్ వై కే ఎస్ అడ్వైజర్ కమిటీ మెంబర్ గా పెద్దగౌని రాజు నియామకం

దేవరుప్పుల (వాస్తవ తెలంగాణ) మండలంలోని పెద్దమడూరు గ్రామానికి చెందిన పెద్ద గౌని రాజు ఏబీవీపీ నాయకునిగా బిజెపి కార్యకర్తగా జనగాం జిల్లా సోషల్ మీడియా కో కన్వీనర్ గా పదవులు చేపట్టి ప్రజలకు అందుబాటులో ఉంటున్నాడ . అది గమనించిన ప్రపంచంలోనే అతిపెద్ద యువజన సంస్థలలో ఒకటైన నెహ్రూ యువ కేంద్ర సంఘటన్ ఎన్ వై కే ఎస్ వరంగల్ జిల్లా అడ్వైజర్ కమిటీ సభ్యులుగా బిజెపి పెద్దగౌని రాజు ని కేంద్ర ప్రభుత్వ యూత్ స్పోర్ట్స్ మంత్రి అనురాగ్ సింగ్ ఠాకూర్ నియమించారు , ఈ సందర్భంగా పెద్దగౌని రాజు మాట్లాడుతూ. కేంద్ర ప్రధానమంత్రి నరేంద్ర మోడీ. మంత్రి అనురాగ్ సింగ్ ఠాగూర్ నాపై నమ్మకంగా ఇచ్చినందుకు కట్టుబడి ఉంటానని కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను .తన నియామకానికి సహకరించిన బిజెపి జనగామ జిల్లా అధ్యక్షులు అరుట్ల దశమంత్ రెడ్డి ,రాష్ట్ర నాయకులు లేగా రాంమోహన్ రెడ్డి , జిల్లా ఉపాధ్యక్షులు దుబ్బ రాజశేఖర్ గౌడ్, దొంగరి మహేందర్ , నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్ సుంకరనేని కోటేశ్వర రావు , తదితరులు రాష్ట్ర నాయకులకు జిల్లా నాయకులకు వెన్నంటే ఉండి ప్రోత్సహిస్తున్న కార్యకర్త ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేశారు



# వల్మిడి ఆలయానికి వేలం ద్వారా ఆదాయం రూ.77,000

పాలకుర్తి, ఫిబ్రవరి 1(నమస్తే, హైదరాబాద్):వల్మిడి శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో 2023-2024 సంవత్సరం కొబ్బరి ముక్కలు పోగు చేసుకునే హక్కు, కాంటీన్ నడుపుకొను హక్కు బహిరంగ వేలం పాట ద్వారా రూ. 77,000 దేవాలయానికి ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈఓ బి లక్ష్మీ ప్రసన్న తెలిపారు.వల్మిడి శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో బహిరంగ వేలం పాట నిర్వహించారు.కొబ్బరి ముక్కలు పోగు చేసుకునే హక్కు వేలం పాట ద్వారా రూ 52,000 కాంటీన్ నడుపుకొను హక్కు బహిరంగ వేలం పాట ద్వారా రూ.25,000 హెచ్చు పాట పాడి వల్మిడి గ్రామానికి చెందిన తాళ్ల నవీన్ హక్కు దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో కొడవటూరు దేవాలయ ఈవో వంశీ, అర్చకులు,పాటదారులు, ఆలయ, సిబ్బంది పాల్గొన్నారు.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala ,(M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph: 8499902850/ RNI NO:TEL TEL02028